నవతెలంగాణ
మహబూబ్‌నగర్ 1
గురువారం 17 ఆగస్టు 2023



23 ,24 తేదీలల్లో బాలానగర్లో బోనాల పండగ



నవతెలంగాణ -బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో ఈ నెల 23. 24 తేదీలలో పోచమ్మ. యావాలమ్మ. భవాని మాత బోనాలు ఏర్పాట్లను బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ పెద్దలు తేదీలను ఖరారు చేశారు. తమ ఆడపడుచులను, బంధుమిత్రులను ముందుగానే రప్పించుకునేందుకు తేదీలను నిర్ణయించినట్లు గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ గుడిసెల యాదయ్య, మాజీ సర్పంచ్ ఆచారి. గురుస్వామి శీను, భాస్కర్ గౌడ్, పలువురు ఉన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీ.,

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు బుధవారం చిట్టెం రామ్మోహన్ రెడ్డి పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 472 ల యూనిట్ల కు గాను ప్రస్తుతం 30యూనిట్లు పంపిణీ చేస్తున్న ట్లు ఆయన పేర్కొన్నారు. మిగతావి సెప్టెంబర్ లో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. మేడిపల్లి 6, పినేంచేర్ల 6,ఆత్మకూర్ 18 ,యూనిట్‌కు 1,75,000,సబ్సిడీ 1,31,250, లబ్ధి దారుని పాట 43,750 గా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇటు కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు కురుమూర్తి యాదవ్ ఉపాధ్యక్షులు చంద్రయ్య యాదవ్ మండలాధ్యక్షుడు చంద్రయ్య సంఘ సభ్యులు యాదవ్ పశుసంవర్ధక శాఖ అధికారులు అధికారి నిర్మల, డాక్టర్ రమేష్,లబ్ధిదారులు పాల్గొన్నారు.

కూడు బెట్టని కుమ్మరి వృత్తి

- మాట్టికుండా మటు మాయం
- చావుకు తప్ప పనికిరాని మట్టి కుండలు
- కుండలు చేసే వృత్తిదారులకు బతుకుతెరువు కరువు
- స్టీలు ప్లాస్టిక్ బిందెలుతో సమాజంలో వృత్తి

మట్టి కుండలో వండిన ఆహారం తింటేనే రుచి. ఆరోగ్యంతో పాటు వత్తిదారులకు జీవనోపాధి కలిగించేది ఈ వృత్తి. మట్టి కుండ నీళ్లు తాగిన ఆతికలో వండిన ఆహారం తింటే ఆరుచే వేరు. నేడు ప్లాస్టిక్ స్టీల్ ఇత్తడి యుగంలో వీరి బతుకులు ఆగం అయ్యాయి. మట్టికుండలు చేసే వృత్తి దారులను కంట కన్నీరు పెట్టిస్తోంది. వృత్తిని నమ్ముకున్న వేలాది కుటుంబాలు నేడు ఆకలితో అలమటిస్తున్నారు. వృత్తిదారులను ఆదుకుంటామన్న పాలకులు కుమ్మరి వృత్తిపై దృష్టి పెట్టాలని వృత్తి సంఘం నాయకులు కోరుతున్నారు.



నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మనిషి జీవితంలో ముఖ్యమైనది పుట్టుక మరణం . పుట్టినప్పుడు పురటికి మాయిముంతను పెళ్లిలో ఆరివేణి, నల్లకుండలు, మరణించినప్పుడు సైతం నల్లకుండలు వాడేవారు. పుట్టుక నుండి చావు వరకు మనిషికి తోడుండే కుండా నేడు దూరం అయ్యింది. రైతులకు కావల్సిన కాగు, తోట్టి, ఓడ, వంటి పెద్ద కుండలను తయారు చేసేవారు. రైతులు ఇచ్చిన బిక్షం తీసుకొని జీవనం సాగించేవారు. భూమిన నమ్ముకొని జీవనం సాగించే కులవృత్తి దారులకు జీవనం లేకుండా పోయింది.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కుమ్మరులు 25 వేల జనాభా ఉంది. వీరికి ఎలాంటి భూములు ఇతర ఆస్తులు లేవు. వీరంతా కుల వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్నారు. ఊరుకొండ మండలం మాధారం గ్రామంలో మాద్గుల శేఖర్ కుల వృత్తిని నమ్ముకొని ఏళ్ల తరబడి జీవనం సాగిస్తున్నారు తాతముతాతల నుంచి నమ్ముకున్న వృత్తి నేడు ఆదరణ కరువయ్యింది. దీంతో వీరు బతుకులు రోడ్డున పడ్డాయి. మట్టిపాత్రలు, ఇటుక, పెంకు, మట్టిబోమ్మలు, గ్లైజెడ్ పాత్రలు, నీళ్లసీసాలు, వంట పాత్రలు ప్రభుత్వం చేయూత ఇవ్వాల్సి ఉంది. వీరికి రూ.10లక్షల రుణసదుపాయం కల్పించాలి. కుమ్మరులకు షెడ్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఖాదీ గ్రామీణ పరిశ్రమల ద్వీరా ఆర్థిక సదుపాయం కల్పించాలి. ప్రభుత్వ కార్యాలయాలలో వాడే కుండలు, పూల కుండీలన మట్టిపాత్రలనే వాడే విదంగా చర్యలు తీసుకోవాలి. ఇటుక బట్టీలు బ్రీక్ పరిశ్రమల్లో కుమ్మరులకు అవకాశం కల్పించాలి. పరిశ్రమలకు అందించే సహకారం వీరికి పర్తింప చేయాల్సి ఉంది.



మట్టి పాత్రలో వండిన ఆహారం నాణ్యతతో, మంచి పోషక విలువలతో నిండి ఉంటుంది. మట్టి కుండలో వండితే కలిగే ప్రయోజనాలేమిటో ఇక్కడ తెలుసుకోండి. పాతకాలంలో సాంప్రదాయ వంటలన్నింటినీ మట్టి కుండలలోనే వండేవారు. నిజాని మట్టి పాత్రలలో వండటం ద్వారా అనేక ప్రయోజనాలు ఉండేవి. నేడు ప్రతీ ఇంట్లో మట్టి పాత్రల స్థానంలో ఖరీదైన ఫాన్సీ వంట పాత్రలు, నాన్ స్టిక్ పాత్రలు అంటూ వచ్చి చేరాయి. కానీ, మట్టి పాత్రలో వండిన ఆహారమే నాణ్యతతో, మంచి పోషక విలువలతో నిండి ఉంటుంది. ఇలాంటి ఆహారమే ఆరోగ్యానికి మంచిది. అంతేకాకుండా వీటికి అయ్యే ఖర్చు కూడా చాలా తక్కువ. ఈ రోజుల్లో ప్రజలకు మళ్లీ ఆరోగ్య స్పృహ పెరగడం ద్వారా నేడు మళ్లీ మట్టి పాత్రలలో వండుకోవడానికి మొగ్గుచూపుతున్నారు. కుండ బిర్యానీ, కుండ చికెన్, కుండ చాయ్ అంటూ ప్రత్యేక రెసిపీలను పరిచయం చేస్తున్నారు. మట్టి పాత్రల్లో వండితే కలిగే ప్రయోజనాలేమిటో ఇక్కడ తెలుసుకోండ ఖనిజ లవణాలు కలిసిన ఆహారమట్టికుండల్లో వండితే, ఆహారంలో హానికరమైన లోహ సమ్మేళనాలకు బదులుగా శరీరానికి అవసరమయ్యే ఐరన్, ఫాస్పరస్, కాల్షియం, మెగ్నీషియం మొదలైన ఖనిజాలు చేరతాయి. ఇతర పాత్రల్లో వండినపుడు వేడికి హానికరమైన లోహాలు కరిగి ఆహారంలో కలుస్తాయి, పోషకాలు నశిస్తాయి. మట్టి కుండలో వండితే ఈ సమస్య ఉండదు2. అద్భుతమైన రుచమట్టి కుండలో వండిన ఆహారం చాలా భిన్నంగా, ఎంతో రుచికరంగా ఉంటుంది. కూరలు, రసాలు, సాస్‌లు, సూప్‌లు, మాంసం, బిర్యానీ వంటివి మట్టికుండల్లో వండుకోవచ్చు.

జీర్ణ సమస్యలు ఉండవు

మట్టికి ఉండే ఆల్కలీన్ స్వభావం కారణంగా ఆహారంలోని ఆమ్లత్వాన్ని తటస్థీకరిస్తుంది, ఇది మనకు సులభంగా జీర్ణమయ్యేలా చేస్తుంది. జీర్ణ సమస్యలు అనేవి తలెత్తవు.

పోషక స్థాయిలు పెరుగుతాయి

మట్టి కుండలు సూక్ష్మమైన రంధ్రాలను కలిగి ఉంటాయి. ఈ కారణంగా వీటిలో వండేటపుడు అవి వేడిని, తేమను సమానంగా ప్రసరించడానికి అనుమతిస్తాయి, ఆహారంలో సహజ తేమ, సహజ నూనెలను నిలుపుకోవడంలో సహాయపడుతుంది. తద్వారా పోషక స్థాయిని నిలుపుకుంటుంది.



గుండెకు ఆరోగ్యకరం

ఇతర పాత్రలతో పోలిస్తే మట్టి కుండలలో వంట ప్రక్రియ నెమ్మదిగా సాగుతుంది. అయితే ఇదే చాలా ఉత్తమమైన ప్రక్రియ. తక్కువ నూనె అవసరం అవుతుంది. కాబట్టి, మట్టి కుండలలో వండిన ఆహారం ఇతర పద్దతిలో తయారుచేసిన ఆహారం కంటే కొవ్వులో చాలా తక్కువగా ఉంటుంది. ఇలాంటి ఆహారం మీ హదయానికి మంచిది.

52వ రోజుకు స్కూల్ స్వీపర్ల సమ్మె



నవతెలంగాణ- మహబూబ్ నగర్

స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని గత 52 రోజులుగా సమ్మె చేస్తున్నట్టు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలా గౌడ్ అన్నారు. బుధవారం ధర్నా చౌక్ లో 52వ రోజు సమ్మెలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్ స్వీపర్లు తమ సమస్యలు పరిష్కరించాలని 52 రోజులు సమ్మె కావస్తున్న ప్రభుత్వానికి సిద్ధ శుద్ధి లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల స్కూల్ స్వీపర్లు రిలే నిరాహార దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారు విమర్శించారు. నెలకు రూ. 1623 రూపాయలు మరికొందరికి రు. 400 వేల రూపాయలు కుటుంబం ఎలా గడుస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్ స్లీపర్ లందరికీ నెలకు 27,000 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రాయుడు జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు జిల్లా కోశాధికారి బాలరాజు భూత్పూర్ మండల్ రామస్వామి మన్యం జయమ్మ విజయ్ కుమార్ కుషిధలి ఆనందు వెంకటేష్ వెంకటయ్య ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

గిరిజన జాతికి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి : ఎంపీపీ



నవతెలంగాణ- బాలానగర్

గిరిజన జాతికి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని ఎంపీపీ సుశీలరమేష్ నాయక్ అన్నారు. బుధవారం రాజాపూర్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాజాపూర్ మండలం అధ్యక్షురాలు సుశీల రమేష్ నాయక్‌విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఎస్టీ వర్గీకరణ చేస్తామనడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి.మీరు చెప్పిన మాటను వెంటనే వెనక్కి తీసుకొని గిరిజన జాతికి క్షమాపణ చెప్పాలన్నారు.నోటికి ఏది పడితే అది మాట్లాడం రేవంత్ రెడ్డి బంద్ చెయ్యాలన్నారు.గిరిజన జాతిని ఎవరు అవమానపరిచిన తీవ్రమైన పరిమాణాలు ఉంటాయని వారు హెచ్చరించారు.

రెండో ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి



నవతెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్రంలోని రెండో ఏఎన్ఎంలు, ఈసి ఏఎన్ఎంలు, కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను ఎలాంటి రాత పరీక్షలు లేకుండ బేషరతుగా తక్షణమే పర్మినెంట్ చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి సురేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా తమను రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ ఉన్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ప్రభుత్వ తీరును నిరసిస్తూ బుధవారం నుండిచి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన రెండో ఏఎన్ఎంల నిరవధిక సమ్మెలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని టీటీడీ ధర్నా చౌక్ లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండో ఏఎన్ఎంల న్యాయమైన రెగ్యులరైజేషన్ డిమాండును పట్టించుకోకపోవడంతో ప్రాణాలకు తెగించి తెలంగాణ ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న వారి పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయమైన పర్మినెంట్ డిమాండ్ ను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తూ చర్చలు జరపాలని విజ్ఞప్తి చేశారు. లేనిచో ఈ సమ్మె రోజురోజుకు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెండో ఏఎన్ఎం నాయకులు జయమ్మ, మంజుల,అలివేల, అన్నపూర్ణ, గిరిజ, అంజమ్మ సుజాత,అనురాధ, శ్రీదేవి, పద్మజా, అనురేశ్వారి, లలిత, జానకి,సునీత, కవిత, మంజుల,రాణి, లక్ష్మమ్మ, రేణుక,భాగ్యమ్మ,శోభ తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్ అకస్మిక తనిఖీ

నవతెలంగాణ - మహమ్మదాబాద్

మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్ నీ ఆకస్మిక తనిఖీ చేసిన మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ కె నరసింహ..తనిఖీ చేశారు. సిబ్బందిని పరిచయం చేసుకోని పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీసులు నిర్వహిస్తున్న విధులను ఎస్సై సురేష్..అడిగి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెంటైన్ చేస్తున్న ఎన్నిరిజిస్టర్లు, సిడి ఫైళ్లను చెక్ చేశారు. పోలీస్ స్టేషన్ లో వార్టికల్స్, హెచ్ఆర్ ఎంఎస్ ఆన్లైన్ లో కేసులు వినియోగించువిధానము,టీఎస్ సిఓపిఎస్ ఆన్లైన్ లో కేసులు వివరములు నమోదు చేయు మొదలగు విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి పిటీషన్ ఆన్‌లైన్లో నమోదు చేయాలన్నారు. ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బ్లూ కోట్స్, పెట్రోల్ కార్స్ నిరంతరం పెట్రోల్ నిర్వహించాలని, డయల్ 100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలాన్ని చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. అనంతరం పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని ప్రతిరోజు వారిని తనిఖీ చేయాలని, పెండింగ్ కేసులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. బాధితుల నుండి వచ్చే ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణ గురించి వాహనదారులకు వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఎస్పీ వెనకాల డీఎస్పీ మహేష్, డిసిఆర్బి డిఎస్పి వెంకటరమణ రెడ్డి, ఎస్పీసిసి రామ్ రెడ్డి, ఎస్సై సురేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



దోపిడి వివక్షత ఉన్నంతవరకు గద్దర్ పాట సజీవం

- గద్దర్ జాహిరుద్దీన్ అలీ ఖాన్ల సమస్మరణ లో కవి సమ్మేళనం
- ప్రముఖ ప్రజా వాగ్గేయకారులు జయరాజ్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

మన సమాజంలో దోపిడీ వివక్షత ఉన్నంతవరకు గద్దర్ పాట సజీవంగా ఉంటుందని ప్రముఖ ప్రజా వాగ్గేయకారులు జయరాజు అన్నారు. బుధవారం అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం , సమధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో లక్ష్మణ్ గౌడ్ అధ్యక్షతన రెడ్ క్రాస్ సమావేశ మందిరం లో జరిగిన ప్రజా కళాకారుడు గద్దర్, ప్రజాస్వాంక మేధావి జహిరుద్దీన్ అలీఖాన్ల సమస్మరణ సందర్భంగా కవి సమ్మేళనం ఉర్దూ ముసాయిరా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ ప్రజా వాగ్గేయకారులు జయరాజు పాల్గొని మాట్లాడారు.. సమాజంలో దోపిడీ పీడన కుల ఉన్మాదం ఉన్నంత కాలం గద్దర్ పాట సజీవంగా ఉంటుందన్నారు.ఆయన సామాజిక సమస్యలపై గద్దర్ పాడిన పాటల్ని ఆలపించారు. భారతదేశంలో మతోన్మాదము మనుషుల మధ్య విధ్వంసాన్ని సృష్టిస్తుందని ఆవేదన వెలిబుచ్చారు. గద్దర్ తొలినాళ్లలో అనేక సమరశీల పోరాటాలకు నాయకత్వం వహించారని తెలిపారు. జననాట్యమండలి వ్యవస్థాపకులుగా అనేకమంది కళాకారులకు స్ఫూర్తినిచ్చిన గొప్ప ప్రజాకవి గద్దర్ అని కొనియాడారు. ఎన్కౌంటర్లో చనిపోయిన వాళ్లను కీర్తిస్తూ శవాల స్వాధీనం కొరకు అనేక ఉద్యమాలు నిర్వహించారని ఆయన అన్నారు. పోలీసులు కాల్చి చంపడానికి ప్రయత్నం చేసిన ప్రజల పక్షం వహించిన సాంస్కృతిక సైనికుడు గద్దర్ అని కొనియాడారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పాటలు రాసి పాడి మహిళలను ఉద్యమంలో పాల్గొనేటట్టు చైతన్యవంతుల్ని చేశారని తెలిపారు. కారంచేడు లో దళితులపై జరిగిన దాడికి నిరసనగా "దళిత పులులమ్మ కారంచేడు భూస్వాల తో తలపడి నిలబడిన ""అని పాట పాడి తెలుగు రాష్ట్రాలంతా కూడా ఉద్రూత ఊదించిన మహానుభావుడు గద్దర్ అని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి పాటతో, ఆటతో కృషి చేసిన తెలంగాణ ఉద్యమకారుడు గద్దర్ అని తెలిపారు. సంఘ్ పరివార్, ఆర్ఎస్ఎస్ చేస్తున్న మత ఉన్మాద దుష్టత్వాన్ని గద్దర్ నిరసించారని గుర్తుచేశారు.అంబేద్కర్ మార్క్స్ భారతదేశానికి మార్గదర్శకులని గద్దర్ అనేక సందర్భాల్లో ప్రకటించారని ఆయన తెలిపారు.జహీరుద్దీన్ అలి ఖాన్ ఉర్దూ పత్రిక రంగంలో ప్రజాస్వామ్య విలువలను లౌకిక వాదాన్ని ఆవిష్కరించడంలో మరువలేని కృషి చేశారన్నారు.



గద్దరు జహీరుద్దీన్అలీఖాన్‌ల స్నేహం ఈ దేశంలో మతసామరస్యానికి నిదర్శనం అని ఆయన తెలిపారు. భూస్వామ్య అగ్రవర్ణాల దౌర్జన్యాలను ప్రతిఘటించడం, మతఉన్మాదాన్ని ఎదుర్కోవడం, భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడం, ప్రజాస్వామిక తెలంగాణను నిర్మించుకోవడం లాంటి కార్యక్రమాల ద్వారా గద్దరు జహీరుద్దీన్ అలీ ఖాన్లకు నివాళులర్పించాలని ఆయన పిలుపునిచ్చారు. అనేక సందర్భాలలో గద్దర్ జాహిరుద్దీన్ అలి ఖాన్ ప్రజాస్వామిక ఉద్యమాలలో కలిసి పని చేశారని వాళ్ల ఆశాయా లను కొనసాగించడంలోనే ఈ దేశ భవిష్యత్తు నిర్మాణం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఐపీఎస్ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉబెదుల్ల కొత్వల్ ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 77వ శతంత్ర దినోత్సవం భారతదేశం జరుపుకుంటుందని ఈ 77 సంవత్సరాల కాలంలో కని వినని రీతిలో ఇవాళ దేశంలో అప్రజాస్వామిక చర్యలు నెలకొన్నాయని ఆయన ఆవేదన వెలిబుచ్చారు. అఖిల భారత శాంతి సంఘీభావ సంగము ప్రపంచ యుద్ధాల నివారణ కొరకు మతోన్మాదానికి వ్యతిరేకంగా కుల దృహంకానికి వ్యతిరేకంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఏఐపీఎస్ఓ ఆశయాలను కొనసాగించే విధంగా గద్దర్ జాహిరుద్దీన్ అలీ ఖాన్ తమ జీవిత ఆచరణ ద్వారా నిరూపించారని ఆయన తెలిపారు. ఏఐపీఎస్ఓ జిల్లా సమన్వయ ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఖలీల్, తెలంగాణ ఉద్యమకారుడు ఎమ్మార్పీ ఏసి కన్వీనర్ హనీఫ్ అహ్మద్, సీనియర్ సిటిజన్స్ ఫోరం నాయకులు శ్రీ జగపతి రావు ం, దళిత నాయకులు ప్రవీణ్, ప్రముఖ న్యాయవాది విల్సన్ ప్రజాస్వామ్యవాది బుచ్చారెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు బాబుల్ రెడ్డి , పాల్గొని ప్రసంగించారు. ప్రముఖ కవి కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి,వల్లభాపురం జనార్దన్,ఖాజా మహిమద్దీన్, చిచ్చా పాలమూరు, అబ్దుల్ ఖాదర్, దేవదానం, కురుమయ్య, తదితరులు తమ కవితలను వినిపించారు. ప్రజా కాలకారులు జక్కగోపాల్, శ్యామల, పద్మావతి,సంతోష్ తదితరులు గద్దర్ స్మృతిలో పాటలు పాడారు.రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు రాజసింహులు, అల్మేవ నాయకులు ఫారుఖ్ హుస్సేన్ , జలాలుద్దీన్, ఎన్నారై అజీమ్, ఎంఎ రహీం, సీఐటీయూ నాయకులు కురుమూర్తి , సీపీఐ నాయకులు బాలకిషన్, సురేష్ , గడ్డమీని గోపాల్, టీ ఎఫ్ టీయూ జిల్లా అధ్యక్షులు పి విజయకుమార్ జిల్లా నాయకులు జలాల్ పాషా, మైనార్టీ నాయకులు నిజాముద్దీన్, అమీర్ సోహెల్,తఖీ తదితరులు పాల్గొన్నారు.

మా విజయం బ్లాక్ మెయిలర్లకు చెంపపెట్టు

- అఫిడవిట్ కేసులో విజయం
- మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు



నవతెలంగాణ - మహబూబ్ నగర్

ప్రజా క్షేత్రంలో, ప్రజాబలంతో ఎన్నికల్లో గెలవలేని వారు గెలిచిన వారి గెలుపును జీర్ణించుకోలేక, ఓర్వలేక కుట్రతో తప్పుడు కేసులు వేసి చివరికి అబాసుపాలు అవుతున్నారని మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు అన్నారు. తమపై 2020 సంవత్సరంలో తప్పుడు అఫిడవిట్ దాఖలు చేసి ఎన్నికల్లో గెలిచినట్లు కాంగ్రెస్ నాయకుడు రాఘవేందర్ రాజు వేసిన కేసులో తాము విజయం సాధించినట్లు ఆయన వివరించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని న్యూ టౌన్ లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2వ వార్డు పరిధిలో తాను, 21 వ వార్డు పరిధిలో ఆనంద్ కుమార్, పదవ వార్డు పరిధిలో ఎం రాణి, 29వ వార్డు పరిధిలో మహబూబ్ అలీ, 33 వ వార్డు పరిధిలో మహమ్మద్ మునీరుద్దీన్ బీఆర్ఎస్ పార్టీ తరపున ఎన్నికల్లో గెలిచినట్లు చైర్మన్ నర్సింహులు తెలిపారు. తమ ఐదుగురి పై తప్పుడు అఫిడవిట్ దాఖలు చేశారంటూ వేసిన కేసులో ఇవాళ తాము విజయం సాధించినట్లు చైర్మన్ వివరించారు.

తనపై, ఆనంద్ కుమార్ పై రాఘవేందర్ రాజు... ఎం రాణిపై రాఘవేందర్ రాజు భార్య జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, మిగతా ఇద్దరు కౌన్సిలర్లపై వారిపై ఓడిన అభ్యర్థులు కేసు వేసినట్లు ఆయన తెలిపారు. తమ ఐదుగురుపై ఇవాళ వేసిన కేసుల్లో తాము గెలిచామన్నారు. తప్పుడు ఆరోపణలతో కేసులు వేసే వారికి ఇది చెంపపెట్టు సమాధానం అని ఆయన పేర్కొన్నారు. మహబూబ్ నగర్ అభివృద్ధి ప్రదాత మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ పై వేసిన అఫిడవిట్ కేసులోనూ అంతిమ ఫలితం ఇలాగే ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎలాంటి ఆధారాలు లేకపోయినా తప్పుడు కేసులతో అయోమయానికి గురి చేయడమే కొందరి నైజం అని మున్సిపల్ చైర్మన్ విమర్శించారు. ఎన్నికల్లో తప్పుడు అఫిడవిట్ సమర్పించినట్లు ఆరోపిస్తూ కాంగ్రెస్ నాయకుడు రాఘవేందర్ రాజు నాపై కోర్టులో వేసిన కేసులో తాము విజయం సాధించినట్లు 21వ వార్డు కౌన్సిలర్ ఆనంద్ కుమార్ గౌడ్ తెలిపారు. తమపై 2020లో కేసు నమోదు చేసినప్పుడే ఈ కేసులో అంతిమ విజయం తమదేనని అర్థం అయినందునే ఈ అంశాన్ని ఎక్కడా చెప్పుకోలేదని ఆయన అన్నారు. ఇవాళ వచ్చిన ఫలితం తప్పుడు ఫిర్యాదులు చేసే వారికి చంపపెట్టు సమాధానం లాంటిదని ఆయన పేర్కొన్నారు. న్యాయం తమ వైపే ఉందని... మంత్రి డాక్టర్ బి శ్రీనివాస్ గౌడ్ పై వేసిన కేసులోనూ ఇదే ఫలితం రిపీట్ అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, కౌన్సిలర్ అనంతరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రశాంత్, శ్రీనివాస్ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అసైన్ ల్యాండ్ భూములకు పట్టాలిస్తాం

- టిఆర్ఎస్ నాయకుల అవనీతి బయటకి తీస్తాం
- కాంగ్రెస్ పార్టీ పీసీసీ కార్యదర్శి అనిరుద్ రెడ్డి





నవ తెలంగాణ - మిడ్జిల్

మూడు నెలల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అసైన్డ్ ల్యాండ్ పేదల భూములకు పట్టాలిస్తామని. ధరణిలో జరిగిన అవినీతిని వెలికి తీసి టిఆర్ఎస్ నాయకుల అవనీతిని ప్రజల ముందు ఉంచుతామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. ప్రజాహిత పాదయాత్రలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా నుండి మహబూబ్‌నగర్ జిల్లాలోని మల్లాపూర్ గ్రామంలో ప్రవేశించింది. మహిళలు ,యువకులు డప్పు వాయిద్యాలతో బతుకమ్మలతో, ఘనంగా స్వాగతం పలికారు. బుధవారం మండలంలోని బోయిన్పల్లి, మిడ్జిల్ గ్రామాల్లో పాదయాత్ర కొనసాగింది, ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొత్తూరు, మల్లాపూర్ గ్రామాలలో అసైన్ ల్యాండ్ భూములు ధరణి పేరుతో పేదలకు పాసు బుక్కులు రాకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవుని పేరుతో ఉన్న భూములు కూడా టిఆర్ఎస్ నాయకులు ఆక్రమించుకుంటున్నారని , దేవుని కూడా మోసం చేసే నాయకులను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అక్రమంగా ఆక్రమించిన భూములను పేదలకు పంచుతామని దేవాలయ భూములను దేవునిపేరా పట్టాలిస్తామని తెలిపారు. రైతులు ఎవరు కూడా బ్యాంకు రుణాలు చెల్లించవద్దని మూడు నెలలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. మహిళలకు 500 కే సిలిండర్, ఉచిత బస్సు సౌకర్యం మహిళ కల్పిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ రాజ్యంలో ఐదు లక్షల రూపాయలతో ఇండ్లు మంజూరు చేసామని , ప్రతి రైతుకు 15వేల రూపాయల రైతుబంధు భూమిలేని కౌలు రైతుకు 12 వేల రూపాయలు రైతుబంధుస్తామని తెలిపారు. ఆయా గ్రామాలలో అంబేద్కర్ పూలే విగ్రహాలకు పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వర్డ్ చైర్మన్ గౌస్ రబ్బాని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మహ్మద్ గౌస్ నరసింహ రాజారెడ్డి సర్పంచ్ జంగయ్య, మాజీ సర్పంచులు వెంకటేష్ గౌడు, సత్యనారాయణ రెడ్డి, వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సంపత్ కుమార్ మల్లికార్జున్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి శంకర్ నాయక్ శ్రీను నాయక్ పర్వతాలు బంగారు సోషల్ మీడియా జడ్చర్ల తాలూకా అధ్యక్షులు బాలు సోషల్ మీడియా మిడ్జిల్ మండల అధ్యక్షులు శివ అఖిల్, బిర్లా మల్లయ్య ఏదుల శివ , దోనూరు జంగయ్య ,హరి గౌడు, అశోక్ కుమార్, వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రభుత్వ పథకాలపై ఇంటింటి సర్వే

నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో బీజేపీ పార్టీ నాయకులు ఇంటింటి సర్వే బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు కొండ బుచ్చిరెడ్డి మండల అధ్యక్షులు డాక్టర్ వెంకటయ్య తో పాటు బీజేపీ నాయకులు పాల్గొన్నారు ఇంటింటి సర్వే లో దళిత బంధు పథకం రేషన్ కార్డులు పెన్షన్లు వివిధ సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం లో అందరికీ సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు.కార్యక్రమంలో మండల నాయకులు మహేందర్ రెడ్డి సుదర్శన్ రెడ్డి , అంజలి రెడ్డి,కేశవులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులను నివారించాలి: కలెక్టర్

వనపర్తి : సీజనల్ వ్యాధులను నివారించేందుకు వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్ శాఖల సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం ఉదయం పెబ్బేరు మున్సిపాలిటీ లోని ప్రభుత్వ ఆసుపత్రి, మున్సిపల్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ సీజనల్ వ్యాధులను నివారించేందుకు అవసరమైన మందులు ఉన్నాయా లేవా అని స్టాక్ రిజిస్టరు ద్వారా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చిన వారు ఎలాంటి రోగాలతో ఎక్కువ మంది వస్తున్నారో వివరాలు సేకరించారు. రోగులతో మాట్లాడి వైద్య సేవల పై ఆరా తీశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష నిర్వహించారు చేపట్టిన అభివృద్ధి పనులు పారిశుద్ధ కార్యక్రమాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దోమలు విపరీతంగా పెరిగాయని వాటి నివారించడానికి ప్రజలకు అవగాహన కల్పించాలని మురుగునీరు ఎక్కడ ఆగకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలి అన్నారు. చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి అయ్యేవిధంగా చూడాలని ఆదేశించారు విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు.

నవతెలంగాణ

వనపర్తి

2

గురువారం 17 ఆగస్టు 2023



పుస్తకాలతోనే విజ్ఞాన వికాసం



వనపర్తి : మన విశ్వంలో ఎప్పుడు ఎక్కడ ఏమి జరిగిందన్న సమాచారాన్ని తెలుసుకోవడానికి పుస్తకభాండగారమే మనిషి విజ్ఞానానికి తోడ్పడుతుందని మాజీ కౌన్సిలర్, ఐక్య వేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ అన్నారు. నవతెలంగాణ పబ్లికేషన్ హౌస్ ను ఆయన సందర్శించి పుస్తకాలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్ర, ప్రపంచ విజ్ఞానం,పుస్తక భాండాగారం ద్వారానే విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోగలిగే శక్తి ఉందన్నారు. ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు నాగరాజుకు, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషాకు, ఉమ్మడి జిల్లా స్టాపర్ శ్రీనివాస్ సాగర్కు విప్లవ నేత చేగువేరా పోరాట సంచికలను బహుమతిగా అందజేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు రాజీవ్ చౌక్ లో ఉన్న నవతెలంగాణ స్టాల్ ను సందర్శించి చరిత్ర పుస్తకాలు కొని విజ్ఞానాన్ని పొందాలని సతీష్ యాదవ్ పేర్కొన్నారు.

హాస్టల్ సమస్యపై కేవీపీఎస్ సర్వే

నవతెలంగాణ- ఆత్మకూరు

. అమరచింత మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ లో కేవీపీఎస్ బృందం. మంగళవారం రాత్రి హాస్టల్ సమస్యల పై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ మాట్లాడుతూ. హాస్టల్ లో కాంపౌండ్ వాల్ అసంపూర్తిగా నిర్మాణం చేయడంతో విషపురుగులు హాస్టల్లోకి ప్రవేశించే అవకాశం ఉందని తెలిపారు. కనుక వెంటనే అధికారులు చర్య తీసుకుని కాంపౌండ్ వాల్ పూర్తి నిర్మాణం చేపట్టే విధంగా చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో.కేవీపీఎస్ మండల నాయకులు అరుణ్ కుమార్ .నిశాంత్. తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవ తెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామంలో పులగూరి నాగమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది మృతురాలి కుటుంబాన్ని బుధవారం బిఆర్ఎస్ మండల నాయకులు ఎద్దుల సురేందర్ రెడ్డి నాగమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. డైరెక్టర్ నరసింహ నాయకులు కోటీశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, వడ్డే తిరుపతయ్య, గాలన్న, చిన్న రాముడు తదితరులు పాల్గొన్నారు

500 కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

నవ తెలంగాణ- వీపనగండ్ల

ఆరెకటికల అభివృద్ధి కోసం ప్రభుత్వం 500 కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆరెకటికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ అన్నారు. మండల పరిధిలోని గోపాల్ దిన్నె గ్రామంలో సంఘం సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సారావృత్తి మటన్ వృత్తి మటన్ వృత్తి చేసుకుని ఆరె కటికలు జీవనం సాధించడం జరుగుతుందని పేర్కొన్నారు. వైన్ షాపులో ఎస్సీలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించడం దారుణం అన్నారు. ఆరెకటికలకు 30% కల్పించాలని డిమాండ్ చేశారు. షాపులకు ఉచిత కరెంటు అందించాలన్నారు చొ కు న బోటీలకు 90శాతం తో సబ్సిడీ రుణం మూడు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 18 తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ దగ్గర ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు కార్యక్రమాన్ని అరకటికలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పెరిగించారు కార్యక్రమంలో ఆరెకటిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నోజీ, మండల అధ్యక్షులు శివాజీ, రఘు శంకర్, బాలాజీ వెంకటేశులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

వీపనగండ్ల : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని మండల స్పెషల్ అధికారి సుధాకర్ రెడ్డి అన్నారు బుధవారం రోజు మండల కేంద్రంలోని బీసీ హాస్టల కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆయన పరిశీలించారు. సందర్భంగా ఆయన పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిశీలన చేశారు కస్తూర్బా గాంధీ పాఠశాలలో మరుగుదొడ్లు అసంపూర్తిగా నిర్మించి వదిలేయడం జరిగిందన్నారు. విద్యార్థినిలకు సరిపడా మరుగుదొడ్లు లేవని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు . విధుల పట్ల విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు చర్యలు తప్పవని హెచ్చరించారు.హాస్టల్ ఇన్చార్జి వార్డెన్ శివయ్యను ఫోన్లో మాట్లాడి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కథలప్ప, సర్పంచి నరసింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు

నూతన పిల్ల కాల్వ కోసం మంత్రికి వినతి

నవతెలంగాణ -రేవల్లి

గోపాల్ పేట్ మండలం చాకలపల్లి గ్రామంలో ఈనెల 14న వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన కోసం చాగలపల్లి గ్రామాన్నికి వచ్చిన మంత్రి నిరంజన్ రెడ్డి, నూతన పిల్ల కాలువ కావాలని వినతి పత్రం గ్రామస్తులు అందించారు.మంత్రి స్పందించి (కేఎల్ ఐ) అధికారులకు అప్పగించారు, బుధవారం (కేఎల్ఐ) డిఇ " వెంకటరమణ దేవి " గ్రామానికి చేరుకొని కేఎల్ఐ-18 నుండి పొల్కేపాడు గ్రామ శివారు వరకు పిల్ల కాలువ మంజూరు చేసి నూతన సంవత్సరంలో పనులు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు అంజయ్య, ధర్మనాయక్, కృష్ణయ్య, నరసయ్య పాల్గొన్నారు.

సోషల్ మీడియా మండల కన్వీనర్ గా రాము

మదనాపురం : మదనాపురం మండల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా కొన్నూర్ గ్రామానికి చెందిన నాయిని రాము నియామకం అయ్యారు. మండల కాంగ్రెస్ లో అత్యుత్తమగా పనిచేస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన నాయిని రాముకు రాష్ట్ర కమిటి చొరవ చూపించి నియామక పత్రాన్ని జారీ చేసింది. అందుకు సహకరించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తకాపు శివసేనా రెడ్డికి,పీసీసీ ప్రధాన కార్యదర్శి, దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాటం ప్రదీప్ కుమార్ గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి రాఘవేంద్ర,యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా రాష్ట్ర కో ఆర్డినేటర్ కావలి అశోక్ కుమార్కి ప్రత్యేక దన్యవాదాలు తెలియజేశారు.

జిల్లా వైద్య అధికారికి ఏఎన్ఎం లు సమ్మె నోటీసు అందజేత

వనపర్తి : వనపర్తి జిల్లాకు చెందిన రెండవ ఏఎన్ఎం లు జిల్లా వైద్యాధికారి కార్యాలయం అసిస్టెంట్ జిల్లా వైద్యాధికారికి సమ్మె నోటీసును బుధవారం అందజేశారు. రెండవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని, కొత్తగా ఏఎన్ఎంల భర్తీకి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలన్న డిమాండ్లతో రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా తాము కూడా సమ్మెకు వెళుతున్నట్టు నోటీసులో పేర్కొన్నారు. డిమాండ్లు నెరవేరే దాకా సమ్మె సాగిస్తామని నోటీసులో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, లక్ష్మమ్మ, లావణ్య, నాగలక్ష్మి సుమిత్ర, మహేశ్వరి, సబిత, విజయలక్ష్మి, రాధిక, పద్మ పాల్గొన్నారు.

క్షయ వ్యాదిగ్రస్తులకు పోషకాహార కిట్ల పంపిణి

మదనాపురం : మదనాపురం మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న క్షయ వ్యాది గ్రస్తులకు డాక్టర్ సాయినాథ్ రెడ్డి పోషకాహార కిట్లను అందజేశారు. బుధవారం మండల కేంద్రంలోని పిహెచ్ సిలో కిట్లను అందించిన వైద్యాధికారులు సమావేశంలో మాట్లాడారు.గత కొన్ని నెలలుగా ఎంపిఆర్ క్రషర్ యజమాని బానుప్రకాష్ క్షయ వ్యాధి గ్రస్తుల కోసం పోషకాహార కిట్లను స్వంత ఖర్చులతో ఏర్పాటు చేస్తూ అండగా నిలుస్తున్నారని కొనియాడారు. అనంతరం ఆసుపత్రిలో కాన్పు అయిన మహిళకు కేసీఆర్ కిట్టుని పంపిణి చేసి జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో డాక్టర్లు పరిమళ,డాక్టర్ భవాని రెడ్డి,హెల్త్ సూపర్వైజర్ప్రమీల,సిబ్బందిసురేష్ గౌడ్,విజయ్,శిల్ప,పాల్గొన్నారు.

ఉత్తమ పురస్కార అవార్డ్ గ్రహీతకు అభినందన

మదనాపురం : వనపర్తి జిల్లా ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిగా మదనాపురం మండలం నర్సింగపురం గ్రామానికి చెందిన బక్షి చంద్రశేఖర్ రావ్ మంగళవారం నాడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పురస్కారం అందుకున్నారు.బుధవారం మదనాపురం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జన్ను వెంకట్ నారాయణ,జిల్లా రైతు బంధు సభ్యులు కారెడ్డి రవీందర్ రెడ్డి అవార్డ్ గ్రహిత అయిన బక్షి చంద్రశేఖర్ రావుని కలుసుకొని హార్దిక శు భాకాంక్షలు తెలియజేసి అభినందించారు.కార్యక్రమంలో ఆత్మకూర్ సిఐ రత్నం, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ భీంరెడ్డి తదితరులు ఉన్నారు.

రోడ్డు భద్రతలపై అవగాహన

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో ప్రజలకు రోడ్డు రవాణా భద్రత పై ఆత్మకూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది వారి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాహనదారులు తమ వాహనాలు పిల్లలకు ఇవ్వవద్దని, వాహనాలకు పత్రాలు ఉండాలని, ప్రయాణంలో హెల్మెట్ ధరించాలని, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పాటించాలని పేర్కొన్నారు. ఇటి కార్యక్రమంలో ఏఎస్ఐ బీచు పల్లి, హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, కానిస్టేబుల్ రామకృష్ణ ,సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

అంతర్ జిల్లా ఫుట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహణ అభినందనీయం

• రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





నవతెలంగాణ- వనపర్తి/ పెబ్బేరు

ఫుట్ బాల్ అసోసియేషన్ ద్వారా అంతర్ జిల్లా ఫుట్ బాల్ టోర్నమెంట్ ను వనపర్తి జిల్లాలో నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ అన్నారు. ఆగస్టు, 16 నుండి 18 వరకు పెబ్బేరు మండలంలోని పి.జే.పి క్రీడా మైదానంలో అంతర్ జిల్లా స్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్ నిర్వహించగా బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి క్రీడలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు. ప్రతి క్రీడాకారునిలో ప్రత్యేక ప్రతిభ ఉంటుందని, సాటి క్రీడాకారుని లో ఉన్న ప్రతిభను గుర్తించి వారితో పోటీపడి ప్రతిభను నేర్చుకోవాలి తప్ప తక్కువ చేసి చూడవద్దని దీనినే క్రీడాస్ఫూర్తి అంటారని వివరించారు. వనపర్తి జిల్లా చాలా ప్రత్యేకత కలిగిందని, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులను అందించిన జిల్లా వనపర్తి అని తెలిపారు. ఇక్కడ ఉన్న ప్రత్యేకతలను తెలుసుకోవాలని, జూరాల, రంగాపూర్, బీచ్ పల్లి వంటి ప్రాంతాలను సందర్శించాలని తెలిపారు. ఈ ప్రాంతం చిరకాలంగా మీ మదిలో గుర్తుండిపోవాలని చెప్పారు. ఆటల ద్వారా తమ నైపుణ్యాన్ని మెరుగు పరుచుకోవాలని సూచించారు. గెలుపు ఓటములు సహజమని, గెలిచిన వారు ఓడిన వాళ్ళను వారు పోరాడిన తీరును మెచ్చుకోవాలి సూచించారు. మరడొన, మెస్సీ, రోనాల్డో వంటి అంతర్జాతీయ ఫుట్ బాల్ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో క్రీడా సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తున్నందుకు ఫుట్ బాల్ అసోసియేషన్ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. క్రమశిక్షణతో ఆటలు ఆడితే నైపుణ్యం, సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ఏ ప్రాంతంలో వెళ్లి టోర్నమెంట్ లో పాల్గొన్నా కొన్ని జ్ఞాపకాలు ఉండిపోతాయని, వనపర్తి జిల్లా నుండి అందరూ తీపి జ్ఞాపకాలతో వెళ్లాలని ఆకాంక్షించారు. ఇక్కడి వంటకాలు చాలా బాగుంటాయని అదేవిధంగా చూడవలసిన ప్రాంతాలు సైతం ఉన్నాయని తెలియజేశారు. క్రీడాకారులు ఆటలు ఆడేటప్పుడు వారి మొహంలో ఒక చైతన్యం, ఉత్తేజం ఉంటుందని అది జీవితంలో ఒక చుక్కాని వలె పని చేస్తుందని తెలిపారు. భారత దేశంలో సైతం పేరుగాంచిన గొప్ప ఫుట్ బాల్ క్రీడాకారులు ఉన్నారని అందులో సునీల్ చత్రి ఒకరని తెలిపారు. అతన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కరుణశ్రీ, మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు, వైస్ చైర్మన్ కర్రే స్వామి, జిల్లా క్రీడా శాఖల అధికారి సుధీర్ రెడ్డి, తహశీల్దార్ లక్ష్మి, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలి

• జాయింట్ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ సర్ఫరాజు అహ్మద్ ఆదేశం

వనపర్తి : ఓటు హక్కు అర్హత ఉన్న ప్రతి వ్యక్తి కి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసే విధంగా గ్రామ, వార్డు స్థాయిలో ప్రచారం చేయించాలని జాయింట్ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ సర్ఫరాజ్ అహ్మద్ సూచించారు. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్ నుండి కలెక్టర్లు, స్వీప్ నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18-19 సంవత్సరాల వయస్సు పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే విధంగా స్వీప్ యాక్టివిటీ ద్వారా మండల, గ్రామ స్థాయిలో ప్రచారం చేయించాలని సూచించారు. అదేవిధంగా దివ్యంగులు, ట్రాన్స్ జెండర్స్ లు ప్రతి ఒకరు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే విధంగా చూడాలన్నారు. గ్రామ మండల స్థాయిలో ఇంటింటికి వెళ్లి 18-19 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఎవరైనా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోలేని వారు ఉన్నారా అనేది తెలుసుకునే విధంగా చూడాలన్నారు. కళాశాలలో ఓటరు నమోదు పై ప్రచారం చేయాలని, చునావ్ పాఠశాల యటివిటిలు చేయించాలని సూచించారు. పిల్లలకు ఎన్నికల అవగాహన కలిగించే విధంగా ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే స్వీప్ యాక్టివిటీ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కొత్త ఓటరు నమోదుకై వచ్చిన దరఖాస్తులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పరిష్కరించడం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో స్వీప్ యాక్టివిటీ పెంచడానికి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఆర్డీవో పద్మావతి, స్వీప్ నోడల్ అధికారి రమేష్ రెడ్డి, రామ మహేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ మీడియం విద్యార్థులకు బాలల హక్కులపై అవగాహన

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఉర్దూ మీడియం విద్యార్థులకు బాలల హక్కులు-రక్షణ చట్టాలు అంశం పైన జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సంరక్షణ అధికారి సురేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆదరణ కల్పించారు. బాల్య వివాహ నిషేధ చట్టం 2006, ఫోక్సో చట్టం 2012, చైల్డ్ లేబర్ యాక్ట్ ల మీద అవగాహన కల్పించారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాలికలకు, 21 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాలురకి వివాహం చేయడం చట్టరీత్యా నేరం అన్నారు. అలా చేస్తే రెండు సంవత్సరాల జైలు శిక్ష, ఒక లక్ష రూపాయలు జరిమానా ఉంటుందన్నారు. పొక్సో చట్టం 2012 ప్రకారం బాలల పైన ఎటువంటి లైంగిక వేధింపులకు గురిచేసినా చట్టం ప్రకారము శిక్షింపబడుతారన్నారు. సేఫ్ టచ్, అన్ సేఫ్ టచ్ గురించి అమ్మాయిలకు అవగాహన కల్పించారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాల బాలికలు ఎటువంటి ఇబ్బందులకు గురైనా చైల్డ్ లైన్ నెంబర్ 1098 కి కాల్ చేసి తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ హసన్, లెక్చరర్ ఆనంద్, సోషల్ వర్కర్ నరేందర్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నోటరీ ప్లాట్లకు రెగ్యులరైజేషనుకు అవకాశం : కలెక్టర్

వనపర్తి : మున్సిపాలిటీ పరిధిలో రిజిస్ట్రేషన్ కాకుండా కేవలం నోటరీ కలిగిన ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసి రెగ్యులరైజ్ చేసేకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని దీనిని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ నేడోక ప్రకటనలో తెలిపారు. జి. ఒ యం.ఎస్ నెంబర్ 84 అనుసరించి ఎవరైతే ప్లాటు కొనుగోలు చేసి వివిధ కారణాల వల్ల రిజిస్ట్రేషన్ కాకుండా కేవలం నోటరీ కలిగి ఉన్నారో వారికి ఈ జి. ఓ ప్రకారం రిజిస్ట్రేషన్ చేసి రెగ్యులరైజ్ చేసుకోడానికి అవాకాశం కల్పిస్తుందన్నారు. నోటరీ కలిగి ఉండి 125 గజాల లోపు స్థలం ఉంటే అలాంటి వారి నుండి దరఖాస్తులు తీసుకొని ఎలాంటి స్టాంప్ చార్జీలు లేకుండా రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. 125 గజాల స్థలం కంటే ఎక్కువ ఉంటే ప్రస్తుతం ఉన్న స్టాంప్ రేటు ప్రకారం స్టాంప్ చార్జీలు వసూలు చేసి అదనంగా 5 రూపాయలు జరిమానాతో రిజిస్ట్రేషన్ చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేందుకు మీసేవ ద్వారా తగిన ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

కార్మికులకు సంక్షేమ పథకాలు సకాలంలో అందజేయాలి : సీఐటీయూ



నవతెలంగాణ -పెద్దమందడి

కార్మికులకు సంక్షేమ పథకాలు సకాలంలో అందజేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం పెద్దమందడి గ్రామ కమిటీ సమావేశం శ్రీనివాసులు అధ్యక్షతన బుధవారం పెద్దమందడి సగర సంగం కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు. ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఉన్న ఈ కార్మికులకు దరఖాస్తు చేసిన సంక్షేమ పథకాలు సకాలంలో అందజేయడం లేదని దరఖాస్తు చేసిన ప్రతి కార్మికుడికి సంక్షేమ బోర్డు సహాయం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు ద్వారా ప్రమాద బీమా సౌకర్యం 30 లక్షలు చేయాలని, మరియు సాధారణ మరణానికి 5,00,000, కాన్పులకు 50 వేల రూపాయలు, వివాహ కానుక లక్ష రూపాయలు ఇవ్వాలని, కేంద్ర చట్టం ప్రకారం అన్ని సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అందరికీ పెన్షన్ 10,000 ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం పెద్దమందడి గ్రామ కమిటీ కార్యదర్శి రామకృష్ణ ,నాయకులు బురాన్ శ్రీను , కురుమూర్తి , ఉషన్న, సి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు కింద పడి ఇద్దరు మృతి

నవతెలంగాణ - మదనాపురం

మహబూబ్ నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం కురుమూర్తి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు బైక్ పై నుండి బస్సు కింద పడి మృతి చెందగా మరొక యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. వనపర్తి జిల్లా మదనాపురం మండలంలోని కొన్నూర్ గ్రామం నుండి స్వంత గ్రామానికి వెళుండగా అమ్మాపూర్ గ్రామ శివారులో దారుణం చోటు చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. తెలుగు కుమార్ తండ్రి బాలయ్య 28సంవత్సరాల వ్యక్తి అక్కడే మృతి చెందగా హరిజన్ మహేష్ తండ్రి బాలరాం 30సంవత్సరాల యువకుడిని ఆసుపత్రికి తరలిస్తుండగా చనిపోయినట్లు తెలిపారు. హరిజన్ గోపాల్ తండ్రి సొంతన్న 34సంవత్సరాల యువకుడికి గాయాలైనట్లు వెల్లడించారు.మృతదేహాలను ఆత్మకూర్ ఆస్పత్రికి పోస్టుమార్టం కోసం తరలించినట్లు సూచించారు.ఒకే గ్రామంలో విషాదఛాయలు నెలకొనడంతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు కన్నీరుమున్నీరయ్యారు.

గృహలక్ష్మి సర్వేపై సమావేశం

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం నందు బుధవారం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకానికి సంబంధించిన మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని గ్రామంలో గృహలక్ష్మి పథకంపై సర్వే గురించి పలు విషయాలు తెలియజేశారు. సేకరించిన దరఖాస్తులు 1, 954, దరఖాస్తులకు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు గ్రామాల్లో గృహలక్ష్మి పథకం సర్వే ఉన్నత అధికారులు సూచించిన విషయాలను కార్యదర్శిలకు తెలపడం జరిగింది .ప్రతి దరఖాస్తుదారునికి రేషన్ కార్డు, ఆధార్ కార్డు, గతంలో వచ్చిన ఇల్లు, ప్రస్తుతం ఎలాంటి నివాసం ఉంటున్న దన్నారు.తదితర అంశాలు గురించి తెలియజేశారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి నర్సింగ్ రావు, గ్రామాల కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి: ఎన్‌పిఆర్‌డీ



వనపర్తి : వికలాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని జాతీయ వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు ప్రభు స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి) జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ప్రభు స్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ స్వామి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కారం చేయడంలో జిల్లా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. 2022 నుండి వికలాంగుల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని, అయినా ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కానీ ఇప్పటివరకు ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదన్నారు. పెండింగ్ లో ఉన్న ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, జిల్లా నాయకులు రాములు, ఎల్లమ్మ, కృష్ణయ్య, బాబు మధు, చంద్రశేఖర్, కురుమన్న ,వికలాంగులు పాల్గొన్నారు.

వనపర్తి కాంగ్రెస్ వర్గ రాజకీయం



వనపర్తి : వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్లో వర్గ పోరు కొనసాగుతోంది. మాజీమంత్రి, ఏఐసీసీ కార్యదర్శి అయినా డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి వర్సెస్ యువజన కాంగ్రెస్ నాయకుల మధ్య చోటు చేసుకున్న వాగ్వివాదం వర్గ పోరు రాజకీయానికి దారి తీసింద. వనపర్తి కాంగ్రెస్ పార్టీలో డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వర్సెస్ యువజన కాంగ్రెస్ నాయకులు నువ్వా నేనా అన్నట్లుగా బుధవారం నిర్వహించిన బూత్ లెవెల్ స్థాయిలో ఏర్పాటుచేసిన సమావేశం ఇందుకు వేదికయ్యింది. కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ స్థాయిలో ఏ విధంగా ఉందని అబ్జర్వేషన్ కోసం ఏర్పాటు చేసిన సమావేశానికి కాంగ్రెస్ పార్టీ కేంద్ర కమిటీ నుంచి అబ్జర్వర్గా వచ్చిన పీవీ మోహన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చర్చనీయాంశం రసాభాసాగా మారింది. కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు మాజీ మంత్రి చిన్నారెడ్డి నియోజకవర్గంలో తిరుగుతున్నాడని, నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన కమిటీలను తన ఇష్టానుసారంగా ఏర్పాటు చేసుకున్నాడని నియోజకవర్గస్థాయి కార్యకర్తలు నాయకులు వాగ్వాదానికి దిగారు. రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులుగా ఉన్న తన మండలంలో కూడా యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీలో తనకి ఎలాంటి సమాచారం లేదని శివసేనారెడ్డి ప్రశ్నించడంతో మొదలైన వాగ్వాదం తీవ్ర స్థాయికి చేరింది. అనంతరం నాయకులు వారి సలహాలు సూచనలు తెలియజేయాలంటూ నిర్వహిస్తున్న సమయంలో చిన్నారెడ్డి నియోజకవర్గంలో ఒంటరిగా వెళ్తున్నారని ఎవరినీ కలుపుకపోవడం లేదనీ పలువురు నాయకులు చేసిన వ్యక్తులను ఖండిస్తూ చిన్నారెడ్డి వర్గీయులు జై చిన్న అంటూ నినాదాలు చేయడంతో యువజన సంఘం యువకులకు చిన్నారెడ్డి వర్గీయులకు తోపులాట జరిగింది. తామంటే తామంటూ బాహుబలికి దిగిన వారిని మాజీ ఎంపీ మల్లు రవి సముదాయించి పంపివేశారు దీంతో సమావేశం వాయిదా వేశారు.. వాగ్వివాదం కొనసాగుతున్న సమయంలో చిన్నారెడ్డి పల్లెత్తు మాట మాట్లాడకపోవడం చర్చనీయంశంగా మారింది.

నవతెలంగాణ
నాగర్‌కర్నూల్
3
గురువారం 17 ఆగస్టు 2023



విద్యార్థులకు చట్టాలపై అవగాహన



అచ్చంపేట రూరల్ : విద్యార్థినీ, విద్యార్థులు ఇప్పటినుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండి ఉన్నతమైన భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అచ్చంపేట జూనియర్ సివిల్ జడ్జి ఉపాధ్యాయ విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం అచ్చంపేట బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యాభ్యాసంతో పాటే చట్టాల పై అవగాహన కలిగి ఉన్నట్లయితే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతార న్నారు. యవ్వన దశలో చేసే చిన్న చిన్న పొరపాట్లకు పెద్ద పెద్ద శిక్షలకు గురై తమ జీవితాలను అంధకారంలోకి నెట్టివేయబడతారని ఇదంతా చట్టాలపై అవగాహన లేకనే కలిగే దుష్పరిణామాలని వివరించారు. పోక్సో, 498 ఎ మొదలు చట్టాలపై, యువతను ఆకర్షింపజేసి చెడు త్రోవన పట్టించే సోషల్ మీడియాలోని వివిధ అంశాలను, వాటి వల్ల ఆకర్షితులైన యువత తమ బంగారు భవిష్యత్తును కోల్పోయే అంశాల గురించి వివరించారు. కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.శ్రీధర్‌రావు, కార్యదర్శి జి.సుధాకర్, న్యాయవాదులు సత్తయ్య, రవికుమార్, వెంకట శెట్టి, గంగాపురం రాజేందర్, వినోద్, కృష్ణ పాల్గొన్నారు.

సెప్టెంబర్ 10న బీఎస్పీ నల్లమల్ల నగరా సభ



అచ్చంపేట : వచ్చే శాసనసభ ఎన్నికల సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ నల్లమల్ల నగర సభలు సెప్టెంబర్ 10న పట్టణంలోని ఎన్‌టీఆర్ స్టేడియంలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని బీఎస్పీ జిల్లా ఇంచార్జులు బిసమొల్ల యోసేఫ్, అంతటి నాగన్న, జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోనాసి రాంచందర్, తెలిపారు. బుధవారం నగర సభ నిర్వహించడానికి అనుమతి ఇవ్వాలని మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు కొయ్యల శ్రీనివాసులు, అచ్చంపేట అసెంబ్లీ ఇంచార్జ్ మోత్కూరి నాగార్జున, అసెంబ్లీ కమిటీ ఉపాధ్యక్షులు పానుగంటి ఈశ్వర్, నాయకులు గుడ్డటి మల్లయ్య అమ్రాబాద్ మండల అధ్యక్షులు సురేష్ పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు మరో మారు పొడిగింపు

బిజినేపల్లి : మండలంలోని వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో ప్రవేశము కొరకు ప్రవేశ పరీక్షకు హాజరయ్యేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు గడువును పరిపాలనా కారణాల రీత్యా ఈనెల 25వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ పి.భాస్కర్ కుమార్ తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రభుత్వ, గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. నవోదయలో ఆరవ తరగతి ప్రవేశం కోరేటటువంటి అభ్యర్థులు ప్రస్తుతం ఐదో తరగతి ఉమ్మడి జిల్లాలోనే చదువుతూ ఉండి అభ్యర్థుల తల్లిదండ్రుల నివాసము ఉమ్మడి జిల్లాలోనిదై ఉండాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఏదైనా ఇంటర్నెట్ సెంటర్ ద్వారా లేదా మొబైల్ ఫోన్ ద్వారా ఆన్‌లైన్‌లో ఉచితంగానే దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకు గాను ప్రధానోపాధ్యాయుడి సంతకంతో కూడిన ధ్రువపత్రం, ఫోటోతో దరఖాస్తును ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు. ఈనెల 25 చివరి తేదీ అని, ఉమ్మడి జిల్లాలోని తల్లితండ్రులు, ఉపాధ్యాయులు త్వరపడి తమ తమ పిల్లలను ప్రోత్సహించి అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకునేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్ దరఖాస్తులో కులము, లింగం, ప్రాంతం, మీడియం, వైకల్యం వివరాలలో తప్పులుంటే సవరించుకునేందుకు చివరి తేదీ ముగిసిన అనంతరం రెండు రోజులు ఆన్‌లైన్ కరెక్షన్ విండో అందుబాటులో ఉంటుందని చెప్పారు.

రెండో విడత గొర్రెల పంపిణీ



తిమ్మాజిపేట : మండలంలోని వివిధ గ్రామంలో బుధవారం ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి రెండవ విడత గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా కోడుపర్తిలో 23మందికి బుద్ధసముద్రం గ్రామంలో 14మంది లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఉచిత సదుపాయాలను వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉమాదేవి, పశువైద్య అధికారి డాక్టర్ శివరాజ్, గొర్రెల సంఘం అధ్యక్షులు తిక్కలయ్య, మల్లేష్, పశువైద్య సిబ్బంది తిరుపతయ్య, గోపాలమిత్ర స్వామి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



పెద్దకొత్తపల్లి : మండల కేంద్రం లోని ఆల్ సైన్స్ మోడల్ స్కూల్లో కండ్ల కలయిక అవగాహన ఆరోగ్య కార్యక్రమాలపై, సీజనల్ వ్యాధులపై శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ బాలాజీ సింగ్ విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఈ సీజన్‌లో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని లేని ఎడల దోమలు అధికంగా ఉత్పత్తి అయ్యి డెంగీ, మలేరియా వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. అందు కోసం దోమతెరలు వాడాలన్నారు. అలాగే పిల్లలకు గాని, పెద్దలకు గాని కండ్ల కలక వ్యాధులు కూడా వస్తాయన్నారు. వీటిని గుర్తించి కండ్లకు అద్దాలు ధరించాలని ఆస్పత్రికి వస్తే వాటికి చుక్కల మందులు కూడా ఇస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కమిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాసులు, స్కూల్ యాజవ మాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

చీడపీడల నివారణకు సలహాలు



కందనూలు : మండల పరిధిలోని మంతటి గ్రామంలోని పత్తి పంటలను పరిశీలించి వర్షాభావ కారణంగా ఎదురవుతున్న రసం పీల్చే పురుగులు, చీడపీడల నివారణకు సలహాలు, సూచనలు ఇచ్చారు. అదేవిధంగా రైతులందరూ వారి యొక్క పంటలను ఏఈఓ దగ్గర ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సిందిగా సూచించడమైనది. అదేవిధంగా రైతు సోదరులం దరికీ కూడా 5 ఎకరాల కన్నా తక్కువగా భూమి ఉన్నటువంటి చిన్న కారు రైతు పండ్ల తోటలను ఎంఎన్ఆర్ఈజీఎస్ నుంచి సబ్సిడీలో పొందగలరని విషయా న్ని కూడా మండల వ్యవసాయ అధికారి పీ.నర్మదా తెలియజేశారు. సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద పూర్తి వివరాలను పొందాలని ఆమె తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-తెలకపల్లి

మండల కేంద్రంలోని శ్రీనివాస కాలనీలో నాగర్‌కర్నూల్ ఎమ్మె ల్యే మర్రి జనార్ధన్ రెడ్డి సహకారంతో ఎస్‌డీఎఫ్ రూ.5లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు బుధవారం ప్రారంభించినట్లు ఎంపీటీసీ అతినారపు విజయలక్ష్మి తెలిపారు. కాలనీలోని చాకలి నరసింహ ఇంటి నుండి శేఖర్ గౌడ్ ఇంటి వరకు ఈ సీసీ రోడ్డు పనులు చేయనున్నట్లు వారు తెలిపారు. సీసీ రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్ గౌడ్, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ గ్రామీణ



ఉపాధి హామీ పథకం(ఎన్ఆర్ఈజీఎస్) నిధుల నుండి మంజూరైన రూ.10లక్షల నిధులతో గ్రామంలో సీసీ రోడ్డు పనులు బుధవారం ప్రారంభించినట్లు గ్రామ సర్పంచ్ జనుంపల్లి లక్ష్మమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఈశ్వరమ్మ, వార్డు సభ్యులు, కాంగ్రెస్ అధ్యక్షులు అడపాల సతీష్‌రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

సర్వే రిపోర్టు ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక

- మూడు సంస్థలతో జిల్లా వ్యాప్తంగా సర్వే

నవతెలంగాణ-కల్వకుర్తి

రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో ఎలాగైనా అధికారంలోకి రావాలని భావిస్తున్న కాంగ్రెస్ అధిష్టానం అభ్యర్థుల ఎంపిక విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకుంటుంది. సర్వే రిపోర్ట్ ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక ఉంటుందని ఇప్పటికే టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మూడు సంస్థల చేత క్షుణ్ణంగా సర్వే చేస్తున్నారు. అభ్యర్థుల బలబలాలతో పాటు వారిపై ప్రజలలో ఉన్న మద్దతు తదితర అంశాలపై సర్వే చేపట్టారు. ఉమ్మడి జిల్లాలో ఇటీవల అధికార పార్టీతో పాటు వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్న నేపథ్యంలో పార్టీ అధిష్టానానికి అభ్యర్థుల ఎంపిక తలనొప్పిగా మారే అవకాశం ఉంది. కల్వకుర్తి నియోజక వర్గంలో మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిల మధ్య టిక్కెట్ కోసం పోటీ నెలకొంది. 2018 అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి తర్వాత నియోజక వర్గంలో పార్టీ నాయకులను, కార్యకర్తలను వంశీ చంద్‌రెడ్డి పట్టించుకోలేదని, ఆయన ప్రజల విశ్వాసం కోల్పోయారనే విమర్శలు ఉన్న నేపథ్యం లోనే పార్టీ అధిష్టానం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని కాంగ్రెస్ లోకి తీసుకువచ్చారనే ప్రచారం ఉంది. వంశీచంద్‌కు మాత్రం పార్టీ జాతీయ నాయకత్వంతో మంచి సంబంధాలు ఉన్నాయి. సర్వేలో ఆయనకు వ్యతిరేకంగా వచ్చినప్పటికీ టికెట్ ఆయనకే వస్తుందని వంశీ అనుచరులు అభిప్రాయపడుతున్నారు. నాగర్‌కర్నూ ల్ అసెంబ్లీ నియోజకవర్గంలో సైతం మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదం రెడ్డి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. కూచుకుళ్ల తనయుడు రాజేష్‌రెడ్డి ఇటీవల ఢిల్లీలో కాంగ్రెస్‌లో చేరారు. వీరిద్దరిలో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎవరికీ వస్తుందని సర్వే రిపో ర్ట్ ఆధారంగా తేలనుం ది. నాగం మాత్రం పార్టీ టికెట్ నాకే వస్తుందని ధీమాతో ముందుకు సాగుతున్నారు. ఇక కొల్లాపూర్ నియోజకవర్గం విష యాని కొస్తే మాజీ మంత్రి జూపల్లి కృష్ణా రావు, పార్టీ సీనియర్ నాయకుడు చింతలపల్లి జగదీశ్వర్ రావుల మధ్య పోటీ నెలకొంది. జూపల్లి కృష్ణారావుకు నియోజకవర్గంలో ఇప్పటికీ బలమైన క్యాడర్ ఉండడంతో రాబోయే ఎన్నికలలో పార్టీ టికెట్ ఆయనకే దక్కే అవకాశం ఉంది. అధిష్టానం జగదీశ్వర్ రావును బుజ్జగించే పనిలో నిమగ్నమైనట్లు తెలు స్తోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు నియోజకవ ర్గాలలో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. కర్ణాటక ఎన్నికల అనంతరం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలం మరింత పెరగడంతో ఆశావాదుల సంఖ్య సైతం పెరిగిపోతుంది.



ఓటరు జాబితాలో పేరు నమోదు చేయాలి

- జాయింట్ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ సర్ఫరాజ్ అహ్మద్

నవతెలంగాణ-కందనూలు

ఓటు హక్కు అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసే విధంగా గ్రామ, వార్డు స్థాయిలో ప్రచారం చేయించాలని జాయింట్ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ సర్ఫరాజ్ అహ్మద్ సూచించారు. బుధవారం హైదరాబాద్ నుంచి కలెక్టర్లు, స్వీప్ నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18-19 సంవత్సరాల వయస్సు పూర్తయిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే విధంగా స్వీప్ యాక్టివిటీ ద్వారా మండల, గ్రామస్థాయిలో ప్రచారం చేయించాలని సూచించారు. అదేవిధంగా దివ్యంగులు, ట్రాన్స్ జెండర్స్‌లు ప్రతి ఒకరు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే విధంగా చూడాలన్నారు. గ్రామ మండలస్థాయిలో ఇంటింటికి వెళ్లి 18-19 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఎవరైనా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోలేని వారు ఉన్నారా అనేది తెలుసుకునే విధంగా చూడాలన్నారు. కళాశాలలో ఓటరు నమోదుపై ప్రచారం చేయాలని, చునావ్ పాఠశాల యాక్టివిటీలు చేయించాలని సూచించారు. పిల్లలకు ఎన్నికల అవగాహన కలిగించే విధంగా ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే స్వీప్ యాక్టివిటీ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కొత్త ఓటరు నమోదుకై వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పరిష్కరిశీలిస్తున్నామన్నారు. మండలస్థాయిలో స్వీప్ యాక్టివిటీ పెంచడానికి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ కే.సీతారామ రావు, డీఈఓ గోవిందరాజులు, స్వీప్ నోడల్ ఆఫీసర్ రామమోహన్, సెక్షన్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశాలనికి అధికారులు, ప్రజాప్రతినిధులు డుమ్మా..

- సజావుగా సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-ఉప్పునుంతల

మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమావేశానికి స్వల్ప సంఖ్యలో హాజరయ్యారు. సమావేశ హల్ అంతా



ఖాళీ కుర్చీలతో దర్శనమిచ్చాయి. సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వస్తే తప్ప అధికారులు ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో హాజరుకారని పలువురు చర్చించుకుంటున్నారు. మండలంలో ఈ ఖరీఫ్ సీజన్‌లో వర్షపాతం తక్కువగా నమోదు కావడం వల్ల పంటలంతా ఎండిపోయి రైతులు ఇబ్బందుల్లో ఉన్నారని అందుకు ఉప్పునుంతల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఆ దిశగా వ్యవసాయ అధికారులు ప్రభుత్వానికి నివేదికలు అందించాలని ఉప్పునుంతల గ్రామ సర్పంచ్ కట్ట సరిత అనంతరెడ్డి కోరారు. అదేవిధంగా ఉప్పునుంతల నుండి మర్రిపల్లి గ్రామానికి బీటీ రోడ్డు పునరుద్ధరణ నిర్మాణం పనులు చేపడుతున్నట్లు సూచిస్తున్న విషయం మాకు అనుమానంగా ఉందని, ఇది కేవలం ఎన్నికల హడావిడిగా ఉందని మర్రిపల్లి గ్రామ ఎంపీటీసీ నాగటి మల్లయ్య ప్రశ్నించారు. అదేవిధంగా ప్రభుత్వం ద్వారా అందిస్తున్న గృహలక్ష్మి పథకం అర్హులైన అందరికీ అందించే విధంగా సమన్వయం పాటించి అందుకోసం గడువు పెంచాలని ప్రజాప్రతినిధులు ఏకధాటిగా సభాముఖంగా కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణరావు, ఆయా శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



రెండవ ఏఎన్ఎంలతో పాటు అందరని రెగ్యులర్ చేయాలి : ఏఐటీయూ



నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ రాష్ట్రంలో రెండవ ఏఎన్ఎంలతో పాటు, ఈసీ, అర్బన్ ఆర్బీఎస్కే, 104 అందరిని ఎలాంటి షరతులు లేకుండా భేషరతుగా రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ డిమాండ్ చేశారు. బుధవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మొదటి రోజు రాష్ట్ర వ్యాప్తంగా రెండవ ఏఎన్ఎంలతో పాటు అందరని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మె నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లా పాత కలెక్టర్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె కొనసాగుతుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20ఏండ్ల నుంచి చాలీచాలని వేతనాలు తీసుకుంటూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎలాంటి పథకాలైన, ప్రజల ఆరోగ్యాలను కాపాడడంలోనూ ప్రతిరోజు 30రకాల ఆన్‌లైన్ చేస్తూ శ్రమదోపిడికి గురవుతున్నారన్నారు. అనేక సంవత్సరాల నుంచి ఏఐటీయూసీ ఆధ్వర్యం లో సెకండ్ ఏఎన్ఎం, ఈసీ, బీఆర్ఎస్కే, 104తో పాటు వివిధ రకాల ఏఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పోరాటాలు చేశామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్లు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఏఎన్ఎంలను ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే వరకు ఈ పోరాటం కొనసాగుతుందన్నారు. గత 20ఏండ్ల నుండి సెకండ్ ఏఎన్ఎంలుగా విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎంలను రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రిజర్వేషన్ చేయాలన్నారు. లేనిపక్షంలో ఎన్‌హెచ్ఎంలో విధులు నిర్వహిస్తూ ఉన్నటువంటి అన్ని క్యాడర్లతో భేశరత్‌గా సమ్మెకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఏఎన్ఎంలందరినీ రెగ్యులర్ చేయాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరిని సమ్మెలో పాల్గొనే విధంగా చేస్తామని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ 2వ ఏఎన్ఎంల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పర్వీన, శ్రీవిద్య, హిమబిందు, సుప్రజ, భాగ్య, మంజుల, లక్ష్మీదేవమ్మ, శిరీష పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటా : కాంగ్రెస్ నేత సుంకిరెడ్డి

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉండి ఆదుకుంటానని పార్టీ నియోజకవర్గ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మండలపరిధిలోని ఎల్లికల్ గ్రామంలో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తల తో సమావేశమై గ్రామంలో నెలకొన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు తీరని అన్యాయం జరిగిందని ధరలు ఆకాశాన్ని అన్యాయాన్ని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఓడిస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. రాబోయే ఎన్నికలలో కల్వకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని అన్నారు. అనంతరం గ్రామంలో వివిధ కారణాలతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న బాధితులను గుర్తించిన ఆయన దాదాపు 16మంది బాధితులకు రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పాటు ఇతరులకు ఆయన ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ నర్మదా నరసింహారెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ తాలూకా అధ్యక్షులు అనిల్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాలరాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటయ్య, శివకృష్ణ, యాదయ్య, శ్రీను పాల్గొన్నారు.



కొల్లాపూర్ కోటపై కాంగ్రెస్సే గెలుస్తుంది



నవతెలంగాణ-పెంట్ల వెల్లి

మండల కేంద్రానికి చెందిన భాస్కర్‌గౌడ్‌ను కొల్లాపూర్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జిగా నియమి తులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యతను అప్ప చెప్పిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనరెడ్డికి, రాష్ట్ర ఇంచార్జ్ సురభిద్వివేదికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కొల్లాపూర్ కోటపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని, అదేవిధంగా నిరుద్యోగ సమస్యలపై పోరాటం చేస్తానని ఆయన తెలిపారు. యువత మేలుకోని కాంగ్రెస్‌ను గెలిపించాలని ఆయన కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమిలేదని, అందువల్ల బీఆర్ఎస్ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గద్దె దించుతామని ఆయన తెలిపారు.

లైన్ ఇన్‌స్పెక్టర్‌కు ఉత్తమ అవార్డు



నవ తెలంగాణ-వంగూరు

విద్యుత్ శాఖలో లైన్ ఇన్‌స్పెక్టర్‌గా ఎన్నో సంవత్సరాల నుండి సేవలందిస్తున్న విజయ్‌కుమార్‌ను ఉత్తమ అవార్డు గ్రహీతగా ఎంపిక చేశారు. ఆగస్టు 15 సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసలు అందుకున్నారు. పని విధానంలో నిబద్ధత ఉన్నట్లయితే ఉన్నత శిఖరాలకు ఎదిగే అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మిత్రులు బుధవారం సన్మానం చేసి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లైన్‌మెన్ లాల్‌సింగ్ చందు, జేఎల్ఎం కళ్యాణ్, శ్రీను, కట్టర్ కృష్ణారెడ్డి, ఆపరేటర్ మల్లయ్య, శివ, జూపల్లి సీనియర్ ఆపరేటర్ దయాకర్ ఉన్నారు.

14లీటర్ల నాటు సారా పట్టివేత



నవతెలంగాణ-అచ్చంపేట రూరల్

నిషేధిత నాటు సారాను తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ కృష్ణ తెలిపారు. బుధవారం అమ్రాబాద్ మండలం, మొల్కమామిడి గ్రామంలో రూట్‌వాచ్ నిర్వహిస్తుండగా కొత్తపల్లి గ్రామానికి చెందిన బలరాం అనే వ్యక్తి తన టీవీఎస్ మోపెడ్‌పై 14లీటర్ల నిషేధిత నాటు సారాను తరలిస్తుండగా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి మోపెడ్‌ను జప్తు చేశామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన నాటు సారాను కలిగి ఉన్న, తయారీకి ఉపయోగించే నల్లబెల్లం అమ్మిన, కొన్న చట్టరీత్యా నేరమని, శిక్షలు తీవ్రంగా ఉంటాయయన్నారు. ఎవరు కూడా ఇలాంటి ఘటనలకు పాల్పడి తమ జీవితాలను చేజేతులారా నాశనం చేసుకోవద్దని కోరారు. ఈ దాడులలో ఎక్సైజ్ శాఖ సబ్ ఇన్‌స్పెక్టర్లు బాలరాజు, సతీష్ కుమార్, కానిస్టేబుల్ ఆసీఫ్‌లు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-అచ్చంపేట రూరల్

అచ్చంపేట మండలంలోని ఆయా గ్రామాలకు సంభందించిన 62మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవ తెలంగాణ-బిజినేపల్లి

మండల పరిధిలోని ఉడుగుల కుంట తండాకు చెందిన మూడవత్ భాష పెద్దకొడుకు మూడవ జాంగిర్ అనారోగ్యంతో చనిపోయారు. విషయం తెలుసుకుని కాంగ్రెస్ నాయకుడు కూచుకుల్ల రాజేష్‌రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని ఇచ్చి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.

గ్రామ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కోడేరు

మండల ఇంచార్జ్ చెల్లెపాటి రాజమౌళి మాదిగ, కో-ఇంచార్జ్ మిద్దె కృష్ణయ్య మాదిగల సమక్షంలో నాగులపల్లి గ్రామ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా వీరపాగ కురుమూర్తి మాదిగ, అధికార ప్రతినిధి వీరపాగ వెంకటస్వామి మాదిగ, ఉపాధ్యక్షులు వీరపాగ శ్రీనివాసులు, బాలస్వామి మాదిగ, ప్రధాన కార్యదర్శి వీరాపాగ పరశురాముడు మాదిగ, కార్యదర్శి వీరపాగ రాజు, కార్యవర్గ సభ్యులు వీరపాగ చిన్న బాలస్వామి, రమేషు, శివ మాదిగ, గౌరవ సలహాదారులు సంకటి రామకృష్ణ మాదిగలను ఎన్నుకున్నారు.

5,483 మంది విద్యార్థుల వీక్షణ

కందనూలు : గాంధీ సినిమాను అన్ని పాఠశాలల విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు ఉచితంగా వీక్షించేలా జిల్లాలో 7 థియేటర్లను ఎంపిక చేసి ప్రదర్శించారు. ఈనెల 24 వరకు ఆయా థియేటర్లలో ప్రదర్శన ఉంటుందని డీఈఓ గోవిందరాజులు తెలిపారు. గాంధీ సినిమాను అన్ని పాఠశాలల విద్యార్థులు వీక్షించేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రామకృష్ణ థియేటర్లలో గాంధీ చిత్రాన్ని జిల్లా కేంద్రంలోని వివిధ పాఠశాలల విద్యార్థులతో కలిసి ఆయన వీక్షించారు. జిల్లాలోని నాగర్‌కర్నూల్ కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి పట్టణాల్లోని థియేటర్లతో రోజుకు 5,483 మంది విద్యార్థులు బుధవారం సినిమాను వీక్షించారని తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు ఉచితంగా చిత్ర ప్రదర్శన ఉంటుందన్నారు. వారం రోజుల్లో అందరూ విద్యార్థులు వీక్షించేలా చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారులను ఆయన ఆదేశించారు



గ్రామాభివృద్ధికి కృషి చేయాలి : ఎమ్మెల్యే



మగనూర్ : గ్రామాభివృద్ధికి పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా కృషి చేసినప్పుడే గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మాగనూరు మండలంలోని వర్కూరు గ్రామానికి డీఎంఎఫ్ నిధుల ద్వారా మూడు లక్షల 65 వేలతో ఆర్‌ఓ ఆర్ (ఫిల్టర్ వాటర్)ప్లాంటుకు భూమిపూజ చేశారు. గ్రామంలో రూ.10 లక్షలతో డ్రైనేజీ పనులకు భూమిపూజ చేశారు. అదేవిధంగా గ్రామంలోని కురువ కులస్తులకు 24 యూనిట్ల గొర్రె పిల్లలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యేను కురువ కులస్తులు గొంగడి, గొర్రెపిల్లను అందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు గ్రామాల అభివృద్ధి కోసం అనేక పథకాలు మంజూరు చేశారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో వచ్చిన తర్వాత గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. మక్తల్ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో సీసీరోడ్లు, డ్రైనేజీలు, పంచాయతీ భవనాల నిర్మాణానికి భూమి పూజ చేశారు. మాగనూరు మండల కేంద్రం నుంచి వర్కూరు మీదుగా నేరేడుగం ,ఉజ్జెల్లి గ్రామాలకు వెళ్లే బీటీ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించే ఏర్పాటు చేస్తానని తెలిపారు. సర్పంచ్ నిర్మల మల్లారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో 20 నిరుపేద కుటుంబాలు ఉంటాయని వారికి గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు మంజూరయ్యే విధంగా చూడాలని సర్పంచ్ ఎమ్మెల్యేని కోరారు. మైనార్టీలకు ఈద్గాకు వెళ్లేందుకు రహదారి గురించి వినతి పత్రం ఇవ్వగా అందుకు సానుకూలంగా స్పందించి రహదారి ఏర్పాట్లకు సహకరిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిర్మల దేవి, జెడ్పిటిసి వెంకటయ్య, సింగల్ విండో అధ్యక్షులు వెంకటరెడ్డి, మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మాగనూరు మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ఎల్లారెడ్డి, సర్పంచులు రాజు ,అశోక్ గౌడు, పశు వైద్యాధికారి వంశీకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మల్లారెడ్డి ,శివరాజ్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ మారెప్ప, మక్తల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వాకిటి శ్రీనివాసులు,లక్ష్మప్ప ,వెంకటేష్, కురువ సంఘం నాయకులు స్థానిక ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..



జోగులాంబగద్వాల : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం గట్టు మండలంలోని మిట్టదొడ్డి గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీని విడిచి నేడు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చుటకు బీఆర్ఎస్‌లోకి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. లక్ష్మన్న, ఆరో వార్డ్‌మెంబర్ నర్సింహులు, పార్వతమ్మ ,సరస్వతి, మహేశ్వరి గంగమ్మ అంజనమ్మ, పార్వతమ్మ మాల చిన్న నర్సింహులు, బసవరాజ్, తారక్, తిమ్మారెడ్డి రంగముని నవీన్ లక్ష్మన్న, ఆంజనేయులు,నరేందర్ అంజి రంజిత్ భీమేష్ హనుమంతు ఉపేంద్ర రమేష్, రంగన్న ,మల్లేష్, సిద్దన్న భీమయ్య, వెంకటేష్, మహేష్ నితిన్, కిట్టు, సోమేశ్వర్ రెడ్డి, ఉరుకుందు, వీరేష్ నర్సింహులు విజయ్‌లతో పాటు దాదాపుగా 50 మందికి పైగా కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్‌గౌడ, ఎంపీపీ విజయ్ కుమార్, సర్పంచ్ షేక్షావలి, బీఆర్ఎస్ నాయకులు శివరామిరెడ్డి, గద్వాల తిమ్మప్ప, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి..

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి ఏఎన్ఎంలు బుధవారం వినతి పత్రం అందజేశారు.ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు అందించిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు ఏఎన్ఎంలు తెలిపారు.

దరఖాస్తు చేసుకోండి

ఉండవల్లి : మద్యం దుకాణాలు దక్కించుకునేందుకు ఈ నెల 18 (శుక్రవారం) వరకు జిల్లా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని అలంపూర్ సర్కిల్ ఎక్సైజ్ శాఖ నాయక్ తెలిపారు. జిల్లా కేంద్రంలో 36 దుకాణాలు గాను 15 దుకాణాలు అల్లంపూర్ నియోజకవర్గం చెందినట్లు ఆయన తెలిపారు.బుధవారం అల్లంపూర్ నియోజకవర్గం లోని మద్యం దుకాణాలకు దాదాపు 200 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. మొత్తం దుకాణాలు 15 అందులో ఎస్సీ రెండు , గౌండ వర్గానికి రెండు రిజర్వేషన్ చేసినట్లు తెలిపారు.ఆసక్తి ఉన్నవారు ఎవరైనా గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. 21న లక్కీ డిప్ ద్వారా ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తి ఉన్న వారు సద్వినియేగం చేసుకోవాలని కోరారు.

రోగులకు అందుబాటులో ఉండాలి

- జిల్లా వైద్య శాఖ అధికారి శశికళ



జోగులాంబ గద్వాల :రోగులకు అందుబాటులో వైద్య సిబ్బంది ఉండాలని జిల్లా వైద్య శాఖ అధికారి శశికళ సూచించారు. బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మల్దకల్ తాటికుంట సబ్ సెంటర్‌లో లెప్రసి సర్వేను.. ఇంటి సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మీ ఇంట్లో ఎవరికైనా రాగి వర్ణంతో కూడిన మచ్చలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.. సర్వేను ఆశా కార్యకర్తలు టీం సభ్యులు ప్రతి ఇంటిని సందర్శించాలని తెలిపారు. గ్రామాల్లో బీపీ షుగర్ పేషెంట్లకు కాంబినేషన్ మందులు వచ్చాయని, ఇట్టి మందులు నెలనెల పరీక్షలు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు తీసుకోవాలన్నారు.. గ్రామాల్లో అత్యవసర సర్వీసులకు 108,102 వాహనాలను ఉపయోగిం చుకోవాలని తెలిపారు. గ్రామాల్లో ఆర్ఎంపీ వారితో పరీక్షలు చేయించుకోవడం మంచిది కాదని, పీహెచ్‌సీలలో చూయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రో గ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజు, పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వరూపారాణి, డీపీఎం మాధవి.. డీఎం హెచ్ఎన్ఓ వరలక్ష్మి ,సీహెచ్ఓ వెంకటస్వామి, సూపర్వైజర్ సత్య మ్మ.. డీపీసీ శ్యాంసుందర్, మక్బుత్ , ఏఎన్ఎం శివజ్యోతి , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి మహాధర్నాను జయప్రదం చేయండి

నారాయణపేటటౌన్ : కోటకొండ మండల సాధన సమితి ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని కోటకొండ మండల సదన సమితి సభ్యులు కోరారు. బుధవారం తిరుమలపూర్, అభంగపూర్ తదితర గ్రామాల్లో పర్యటించి కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సాధన సమితి నాయకులు మాట్లాడుతూ నారాయణపేట పట్టణంలో నిర్వహించనున్న మహాధర్నా కోసం గ్రామాల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు, మేధావులు, ప్రజలు పార్టీలకు అతీతంగా మండల సాధన సమితి ఆధ్వర్యంలో పాల్గొంటున్నట్లు తెలిపారు.



ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలి

- స్వేరో సర్కిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇబ్రహీంబాద్ లక్ష్మణ్



నారాయణపేటటౌన్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యావ్యవస్థలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని స్వేరో సర్కిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇబ్రహీంబాద్ లక్ష్మణ్ అ న్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖలో పలు సమస్యలు ఉన్నాయని అన్నారు. రెగ్యులర్ ఎంఈఓ వ్యవస్థను ఏర్పాటు చేసి, నాణ్యమైన విద్యను అందించాలిసిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చాలా పాఠశాలల్లో జిహెచ్ఎం లు లేక, ఇంచార్జ్ హెచ్ఎం లతోనే సర్దుకుపోతున్నారని, బదిలీలు, ప్రమోషన్‌లు చేపట్టి జీహెచ్ఎంలను ఏర్పాటు చేస్తే పాఠశాలల నిర్వహణ పకడ్బందీగా ఉంటుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 15 వేల ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. పాఠశాలలో స్వీపర్, స్కావెంజెర్, వాచ్ మెన్ లను నియమిస్తే పాఠశాలలు పరిశుభ్రంగా ఉండే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అశోక, బాలరాజు, రవి, వెంకటేష్, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కుపై అవగాహన కల్పించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ లు అపూర్వ్ చౌహాన్, చీర్ల శ్రీనివాస్ ల తో కలిసి సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. మన రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ, అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటింగ్ టర్న్‌ఔట్ పెంపునకు తీసుకోవాల్సిన చర్యలు, నూతన ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితాలో లింగ నిష్పత్తి, జనాభా ఓటర్ల నిష్పత్తి తదితర అంశాలపై రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ జిల్లా కలెక్టర్‌లకు పలు సూచనలు చేశారు. నూతనంగా మంజూరు చేసిన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డులు ముద్రించి అందించాలని , నూతనంగా నమోదైన ఓటర్లు, ముద్రించిన ఓటర్ గుర్తింపు కార్డులు, పంపిణీ చేసిన కార్డులపై నివేదిక సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని రిటర్నింగ్ అధికారులు పోలింగ్ కేంద్రాల వారీగా జనాభా ఓటర్ల నిష్పత్తి, లింగ నిష్పత్తి, ఓటర్లలో యువ ఓటర్ల నిష్పత్తి పై సమాచారం అందించాలని అన్నారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మేరకు జనాభా, ఓటర్ నిష్పత్తి, లింగ నిష్పత్తి ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సమీపిస్తున్న నేపథ్యంలో అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఓటరు టర్న్ ఔట్ పెరిగే దిశగా అవగాహన కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని, ప్రజలలోకి ఎన్నికల కమిషన్ సందేశం విస్తృతంగా వెళ్లే విధంగా వినూత్న రీతిలో ప్రచారం చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో వినూత్న ఆలోచనతో ఓటరు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఓటరు టర్న్ ఔట్ పెంచేందుకు అనుసరించే వ్యూహం, చేపట్టే కార్యక్రమాలపై నివేదిక సమర్పించాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం కల్పించాలని, గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక పరిస్థితుల కనుగుణంగా ప్రచారం చేపట్టాలని అన్నారు.



జిల్లాలోని విద్యా సంస్థలలో ప్రత్యేక ఎలక్టోరల్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, ఓటరు ప్రాముఖ్యత పై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన ఓటరు నమోదు అంశంలో లింగ నిష్పత్తి తక్కువ కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించి నూతన మహిళా ఓటర్లు నమోదు విస్తృతంగా జరిగేలా చూడాలని అన్నారు. రెండవ విడత ఓటర్ జాబితా సవరణలో భాగంగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల కంటే ముందు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని, రెండవ ఓటరు సవరణ షెడ్యూల్ పై సమాచారం అందించాలని, ఆగస్టు 21న విడుదల చేస్తామని, సెప్టెంబర్ 19 లోపు అభ్యంతరాలు, నూతనఓటరు నమోదు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ఆగస్టు 15 నాటికి నమోదైన ఓటర్లు గుర్తింపు కార్డు త్వరగా ముద్రణ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రింటర్లతో సమన్వయం చేసుకొని త్వరగా పంపిణీ చేసేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పోరేషన్ ఈడీ రమేష్ బాబు, కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ నరేష్, సురేష్ , అధికారులు పాల్గొన్నారు.

మన ఊరు - మన బడి పనులను పూర్తి చేయాలి : కలెక్టర్



నారాయణపేటటౌన్ : మన ఊరు - మన బడి పథకం కింద చేపట్టిన పనులను పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో మన ఊరు మన బడికి సంబంధించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడతలో 174 పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందని, అందులో ఇప్పటివరకు 95 శాతం పనులు పూర్తి కాగా18 పాఠశాలలు ప్రారంభించ బడ్డాయని తెలిపారు. పనులలో ఇంకా పూర్తి కానీ వాటిని త్వరగ పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలల వారీగా పనులపై సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ఏ స్థాయిలో పనులు మిగిలిన, పూర్తయిన వాటిని అడిగి తెలుసుకున్నారు. పనుల పై నిర్లక్ష్యం వహించడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల పనులకు శంకుస్థాపన చేయాలని పేర్కొన్నారు. పనులు పూర్తయిన పాటశాలలలో ఫర్నిచర్‌ను తరలించాలన్నారు. ప్రారంభం కానీ పాఠశాలలో ఇతర కాంట్రాక్టర్‌లకు అప్పగించి పనులు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, ఈఈ రాంచందర్ , డీఈ రాము, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్, మొహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి..

బాల్యవివాహాలను అరికట్టాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఐసీడీఎస్, డీడబ్ల్యూఓ, సఖి కేంద్రాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికల విద్యకు తోడ్పాటు అందించాలన్నారు. బాల కార్మిక నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ క్షేత్రాలలో తదితర పనులలో బాల కార్మికులు ఉంటే వారిని వెంటనే గుర్తించి గురుకుల పాఠశాలల్లో చేర్పిం చాలన్నారు. యాక్షన్‌ప్లాన్ ప్రకారం అనిరూట్లలో తిరగాలని, గ్రామాల్లో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. రోజు ప్రణాళిక బద్ధంగా గ్రామాలు పర్యటించాలని ఆదేశించారు. సఖి కేంద్రం ఆధ్వర్యంలో ఉన్న కేసులను పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ముస్కాన్ ఆపరేషన్ ద్వారా 106 మందిని గుర్తించినట్లు వారిలో 18 మందికి విద్యాపరంగా చేర్పించామని అధికారులు తెలిపారు. అలాగే రెండు పోక్సో కేసులు , ఒక బాల్య వివాహం, రెండు సెమి ఆర్ ఫాన్స్ 87 మందికి పాఠశాలలు పంపుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఐ సీడీఎస్, డీడబ్ల్యూఓ, వేణుగోపాల్, తిరుపతయ్య, కవిత, కరిష్మా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రూరల్ ఎస్సైగా ఎస్. జయప్రసాద్



నారాయణపేట టౌన్ : నారాయణపేట మండలం అప్పక్‌పల్లి గ్రామంలో నూతన రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై ఎస్. జయప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో మాట్లాడుతు నారాయణపేట రూరల్ గ్రామాల ప్రజలు ఎవరైన అత్యవసర సమయంలో రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలనుకుంటే ఎస్సై ఎస్. జయప్రసాద్ సెల్. నెం. 8712670417 కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. రూరల్ ప్రజలు ఎవరైనా ఫిర్యాదులు ఇవ్వాలనుకున్న పోలీస్ స్టేషన్ కి ధైర్యంగా వచ్చి ఫిర్యాదులు ఇవ్వవచ్చని అందరికీ సమాన న్యాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యత అని ఎస్ఐ తెలిపారు. రూరల్ పరిధిలో ఎవరైనా ప్రభుత్వ నిషేధిత పదార్థాలు గంజాయి, డ్రగ్స్, అంబర్ జర్ద, గుట్కా లను రవాణా చేసిన నిల్వ ఉంచిన ప్రజలకు విక్రయించిన, అక్రమ వ్యాపారాలు చేసిన, ప్రజలను మోసం చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నారాయణపేట రూరల్ పరిధిలోనీ గ్రామాలు 21 అపక్ పల్లి, జాజాపూర్, అభంగాపూర్, కోటకొండ, బోయిన్ పల్లి,బండగొండ, కొల్లం పల్లి, చిన్న జట్రం, అంత్వార్, అమ్మి రెడ్డి పల్లి, లింగంపల్లి, తిరుమల పూర్, అప్పిరెడ్డిపల్లి, బొమ్మన్ పాడు, ఉటకుంట తండా, బోయిన్పల్లి తండా, పిల్లి గుండ్ల తండా, మేక హనుమాన్ తండ, షేర్నపల్లి, లక్ష్మి పూర్, వండర్ గుట్ట తండా తదితర గ్రామాలు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తాయని తెలిపారు.

రేపటి నుంచి మండల స్థాయి పోటీలు

ఉండవల్లి : విద్యార్థులకు మండల స్థాయి క్రీడ పోటీలు శుక్రవారం నుంచి నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి శివప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అండర్-14లో పాల్గొనే విద్యార్థిని, విద్యార్థులు ఎనిమిదో తరగతి నుంచి కిందిస్థాయి ఉండాలని, అండర్- 17 ఆటలు పా ల్గొన్న విద్యార్థు లకు 9, 10 తరగతి విద్యార్థులు ఉండాలని తెలిపారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఆటల పోటీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో ఆటలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు బోనఫైడ్ సర్టిఫికెట్, మూడుఫోటోలు ,జనన ధ్రువీ కరణ పత్రం, ఆధార్ కార్డుతో రావాలని కోరారు. వ్యాయామ ఉపాధ్యాయుడు భరత్ కుమార్ ఆధ్వర్యంలో ఈ ఆటలు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ,ఆసక్తి కల్గిన విద్యార్థులు క్రీడాపోటీల్లో పాల్గొనాలని కోరారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

- ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి బల్గెర యేసన్న



గట్టు : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.. ఎమ్మార్పీఎస్‌మండల ఇన్‌చార్జి బల్గెర యేసన్న ఆధ్వర్యంలో బుధవారం సల్కపురం గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఉద్యమం ద్వారానే 20,000 వేల ఉద్యోగాలు సాధించారని అన్నారు. అప్పట్లో కొంతమంది కుట్రల వల్ల సుప్రీంకోర్టు ద్వారా ఎస్సీ వర్గీకరణ బిల్లు కొట్టివేసిందని అన్నారు. ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అప్పట్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు న్యాయబద్ధమైనదని, పార్లమెంటులో బిల్లు ఆమోదించడానికి మద్దతు ఇస్తామని, ప్రభుత్వంలోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలు గడిచినప్పటికీ పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం చేయడానికి ముందుకు రాకపోవడం అంటే మాదిగలను మోసం చేయడమేనని అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు సాధించే వంకు గట్టు మండలంలోని మాదిగ ఉపకులాలు ఉద్యమంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం చేసేవరకు ఉద్యమానికి బాసటగానిలవాలని అన్నారు. మందకృష్ణ మాదిగ సారథ్యంలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభ నిమిత్తమై ఎప్పుడు పిలుపు నిచ్చినా గట్టు మండలం తరపున పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణతోనే విద్యా, రాజకీయ రంగాల్లో మాదిగ ఉపకులాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. అనంతరం సల్కపురం నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా బీ.సురేష్, ఎం.సతీష్, అధికార ప్రతినిధిగా డీ.రాజేంద్ర, ప్రధా న కార్యదర్శిగా డీ.వసంత్, సహాయ కార్యదర్శిగా బి.రాజు, కార్యవర్గ సభ్యులుగా రాజేంద్ర, అశోక్, ఆనంద్, రోహిత్, సుమన్, రవి, బీ.సామేలు, బీ.నర్సింహులు, ఎం.లక్ష్మన్న, ఎం.నర్సింహులు ఎన్నికయ్యారు.

కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన



మల్దకల్ : జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా బుధవారం మల్దకల్ మండలంలోని బిజ్వారం గ్రామంలో మండల సూపర్ వైజ ర్లు, ఆశావర్కర్‌లు పలు కాలనీలలో తిరుగుతూ గ్రామస్తులకు అవగాహన కల్పిం చారు. పలు చర్మ రోగాలు స్పర్శలేని ఎర్రని, రాగిరంగు, గోధుమ రంగు గలా మచ్చలు, కాళ్లు, చేతులలో తిమ్మిర్లు, అదేవిధంగా చమట రాకుండా ఉన్న మచ్చలు తొలగిపోవుటకు, ముఖ్యంగా కుష్టు రోగం వచ్చిన సమయంలో రోగం నయమ వుటకు బహుళ ఔషధ చికిత్స(ఎండీటీ) ద్వారా కుష్టు వ్యాధి పూర్తిగా నయమ వుతుందని తెలిపారు. గ్రామంలో కుష్టువ్యాధికి సంభందించి లక్షణాలు కనిపిం చినట్లైతే వెంటనే గ్రామ ఆరోగ్య ఆశా కార్యకర్తలను సంప్రదించాలని అన్నారు. వ్యాధికి సంబంధించి లక్షణాలు కనిపించిన సమయంలో నిర్లక్ష్యం చేసిన ట్లయితే వికలత్వం వచ్చే అవకాశాలు ఉన్నాయని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు జయరామ్, నాగేందర్, ఆశా కార్యకర్త ఎస్.కాంతమ్మ పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామి.. ఆలయంలో ప్రత్యేక పూజలు

మల్దకల్: మండలకేంద్రంలోని స్వయం భు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆల యాన్ని బుధవారం అమావాస్య సందర్భంగా తహసీ ల్దార్ హరికృష్ణ స్వామివారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. స్వామివారి అర్చనలు అర్చకులు రవి ఆచార్య లు చేయించారు. ఆయన వెంబడి ఉపతహసీల్దార్ విజయ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ అశోక్, చంద్రశేఖరరావు ఉన్నారు.





శిక్షణ తరగతులను .. జయప్రదం చేయండి

- జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి

మల్దకల్ : మండల కేంద్రంలోని ప్రైవేటు భవనంలో శిక్షణా తరగతుల సమయం 26.27 తేదీలలో నిర్వహించనున్న సీఐటీయూ జిల్లా శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ వెంకటస్వామి ,వీవీ నరసింహులు కోరారు. బుధవారం మల్దకల్ మండలంలో సీఐటీయూ ముఖ్యకార్యకర్తల సమావేశం సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆగస్టు 26, 27 తేదీలలో రెండు రోజుల పాటు గద్వాల పట్టణంలోని టీఎన్జీవో హాలోలో ట్రేడ్ యూనియన్ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ క్లాసులకు జిల్లాలోని సీఐటీయూ అనుబంధ సంఘాల జిల్లా కమిటీ సభ్యులు మండల కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు హాజరుకావాలని కోరారు. ఈ తరగతులు బోధించుటకు రాష్ట్ర నాయకత్వం వస్తున్నారని తెలిపారు. భవిష్యత్‌లో కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి హక్కుల పరిరక్షణకు సైదాంతికంగా రాజకీయంగా చైతన్యం పరచడం కోసం ఈ తరగతులు నిర్వహిస్తున్నామని ,జిల్లాలోని ప్రజాప్రతినిధులు, మేధావులు, కార్మిక వర్గం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు సామేలు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఆటో నరసింహులు, ఈరన్న, కేవీపీఎస్ నాయకులు సవరన్న, రైతుసంఘం నాయకులు టీ. తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బీ. ఆంజనేయులు



జోగులాంబ గద్వాల : ఏఎన్ఎంలు నిరవధిక సమ్మె ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బీ.ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండవ ఏఎన్ఎంతో పాటు ఈసీ, ఔటసోర్సింగ్, కాంట్రాక్టు ఏఎన్ఎంలను భేషరతుగా రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం ఏఐటీయూసీ ఆధ్వ ర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రెండవ ఏఎన్ఎంలతోపాటు ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో రాజీవ్ మార్గ్ ఎస్టీఓ కార్యాలయం ప్రక్కన నిరవధిక సమ్మెను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఏఎన్ఎంలు శ్రమ దోపిడీకి గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రెండవ ఏఎన్ఎం, తదితర ఏఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్లు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఏఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రంగన్న, రైతు సంగం అధ్యక్షులు గోపాల్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి ఆశన్న, 2వ ఏఎన్ఎం అధ్యక్షురాలు పద్మ ,జ్యోతి నవీనా, దానమ్మ, ఔట్ షార్సింగ్ ఏఎన్ఎంలు సువర్ణ, మర్త,రేణుక, కవిత, మహేశ్వరీ, వెంకటేశ్వరి పాల్గొన్నారు.

పనులను పూర్తి చేయాలి

- జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి శ్రీనివాస్

ఊట్కూర్ : మన ఊరు మనబడి పనులను వేగవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ సెక్టరియల్ అధికారి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నిర్లక్ష్యం వహించరాదని, వారం రోజుల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పనులను ప్రారంభించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. పనులు పూర్తయిన వెంటనే పాఠశాలకు పెయింటింగ్ పూర్తిచేయాలని సూచించారు. జిల్లాలో మొదటి విడతలో 174 పాఠశాలలను ప్రభుత్వం ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందులో ఇప్పటివరకు 95 శాతం పనులు పూర్తి కాగా18 పాఠశాలలు ప్రారంభించ బడ్డాయి. మన ఊరు మన బడి పనులలో పూర్తికానివాటిని త్వరగపూర్తి చేయాలన్నారు.కార్యక్ర మంలో, ఈఈ రాంచందర్, స్థానిక సర్పంచ్ సూర్య ప్రకాష్, మాజీ జెడ్పీటీసీ అరవింద్ ,డీఈ రాము, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్,ప్రధానోపాధ్యాయులు సురేష్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీని సందర్శించిన.. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజు

గట్టు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాచర్ల సబ్‌సెంటర్‌ను డాక్టర్ రాజు సందర్శించి ఎన్‌సీడీ కార్నర్‌ను ఏర్పాటు చేశారు. ఆశా కార్యకర్తల రిజిస్టర్లను అందులో అబాకాడ్స్ జనరేషన్ ను పరిశీలించారు. అనంతరం బీపీ షుగర్ మందుల డ్రగ్స్ స్టాక్ చెక్ చేసుకోవాలని ఆయన అన్నారు. జిల్లా స్టాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంస్టాకు సబ్ సెంటర్ స్టాక్ అన్నీ కూడా టాలీ కావాలని డీపీసీ శ్యాంసుందర్ ఫార్మసిస్ట్‌కి సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్, మక్సూద్ ..ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీహెచ్ఓ హుస్సేన్, ఫార్మసిస్ట్ శ్వేత , ఏఎన్ఎం జగదీశ్వరి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలికలకు విద్యను నిరాకరిస్తున్న తాలిబన్ పాలకులను ఐసిసి విచారించాలి

ఐక్యరాజ్య సమితి ప్రత్యేక దూత గార్డన్ బ్రౌన్

ఐక్యరాజ్య సమితి : ఆఫ్ఘన్ బాలికలు, మహిళలకు విద్య, ఉపాధిని నిరాకరిస్తూ తాలిబన్ నేతలు పాల్పడిన నేరాలకు గానూ వారిని అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం (ఐసిసి) ప్రాసిక్యూట్ చేయాలని అంతర్జాతీయ విద్యా విభాగానికి ఐక్యరాజ్య సమితి ప్రత్యేక దూత గార్డన్ బ్రౌన్ పేర్కొన్నారు. తాలిబన్లు ఆఫ్ఘనిస్తాన్‌ను స్వాధీనం చేసుకుని 15వ తేదీతో రెండేళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా ఆయన ఆన్‌లైన్ పత్రికా సమావేశంలో మాట్లాడారు.

ఈనాడు ప్రపపంచలో మహిళలు, బాలిక హక్కులు తీవ్రంగా ఉల్లంఘించబడుతున్నాయంటే అందుకు పాలకులే బాధ్యత వహించాలని అన్నారు. విద్య, ఉపాధిలను నిరాకరించడమంటే అది లింగ వివక్ష కిందకు వస్తుందని, దాన్ని మానవాళికి వ్యతిరేకంగా జరిగిన నేరంగా చూడాల్సి వుంటుందని అన్నారు. ఈ మేరకు ఐసిసి ప్రాసిక్యూటర్ కరీమ్ ఖాన్‌కు లీగల్ ఒపీనియన్‌ను పంపినట్లు చెప్పారు. అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం ఈ అంశంపై దర్యాప్తు జరపాలని కోరారు. 1996 నుండి 2001 వరకు ఆఫ్ఘనిస్తాన్‌ను పాలించినపుడు కూడా తాలిబన్లు ఇలాగే ఇస్లామిక్ చటాద్దనికి కఠినమైన భాష్యం చెబుతూ మహిళలపై ఆంక్షలు విధించారు.

ఆరవ గ్రేడ్ తర్వాత ఆడపిల్లలు స్కూలుకు వెళ్లరాదని, ఉద్యోగాలు చేయకూడదని, బహిరంగ ప్రదేశాలకు, జిమ్‌లకు, బ్యూటీ సెలూన్లకు వారు వెళ్లరాదని నిషేధం విధించారు. కాందహార్‌లో తాలిబన్ సుప్రీం నేత హిబతుల్లా అఖుంద్జాను కలిసేందుకు ముస్లిం మత పెద్దల ప్రతినిధి బృందాన్ని పంపాల్సిందిగా బ్రౌన్ ముస్లిం దేశాలను కోరారు. మహిళలకు విద్య, ఉపాధులను నిషేధించాలని ఖురాన్‌లో ఎక్కడా పేర్కొనలేదని ఆయనకు వివరించాలని, వెంటనే ఆ నిషేధాన్ని ఎత్తివేయాలని కోరాలని ఆయన సూచించారు. తాలిబన్ల ప్రభుత్వంలోనే ఈ అంశంపై చీలిక వున్నట్లు కనిపిస్తోందని అన్నారు. విద్యా శాఖలో, ప్రభుత్వంలో చాలా మంది బాలికల విద్యా హక్కులు పునరుద్ధరించాలని కోరుకుంటున్నారని అన్నారు. ఇదిలావుండగా, బాలికల విద్యపై ప్రస్తుతమున్న నిషేధం కొనసాగుతుందని తాలిబన్ల ముఖ్య ప్రతినిధి స్పష్టం చేశారు.

కృష్ణ జన్మభూమి వద్ద నిర్మాణాల తొలగింపునకు బ్రేక్



న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లోని మధురలో ఉన్న శ్రీకృష్ణ జన్మభూమి సమీపంలో నాయి బస్తీలో రైల్వేశాఖ తొలగిస్తున్న అక్రమ నిర్మాణాల ప్రక్రియను నిలిపేయాలని సుప్రీంకోర్టు బుధవారం ఆదేశాలు జారీ చేసింది. పది రోజులపాటు కూల్చివేత ప్రక్రియను నిలుపుదల చేయాలని కోర్టు తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. 66 ఏళ్ల యాకుబ్ షా వేసిన పిటిషన్ ఆధారంగా కోర్టు ఈ తీర్పునిచ్చింది. నాయి బస్తీ ప్రాంతంలో తమ కుటుంబాలు 1,880 నుంచి నివసిస్తున్నట్లు పిటిషన్‌లో తెలిపారు. ఆగస్టు 9 నుంచి రైల్వేశాఖ తొలగింపు ప్రక్రియ చేపట్టింది. ఈ కేసులో వచ్చే వారం మళ్లీ వాదనలు కొనసాగనున్నాయి. షా తరపున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ చంద్ర సేన్ వాదిస్తున్నారు. కౌశిక్ చౌదరీ, రాధా తార్కర్, ఆరన్ షాలు న్యాయవాదులుగా ఉన్నారు.

వీడియో కాలింగ్ అండ్ ఐఓటీతో కూడిన క్రిస్టల్ విజన్ 4కే యూహెచ్డీ టీవీని లాంచ్ చేసిన శాంసంగ్

నవతెలంగాణ-హైదరాబాద్ : 17 ఏళ్లుగా గ్లోబల్ నెం.1 టెలివిజన్ బ్రాండ్గా నిలిచిన శాంసంగ్, భారతదేశంలో తన క్రిస్టల్ విజన్ 4కే యూహెచ్ డీ టీ వీని లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. క్రిస్టల్ యూహెచ్ టీవీ లైనప్లో కొత్తగా చేరిన ఈ టీవీలో మల్టీ వాయిస్ అసిస్టెంట్, స్లిమ్ఫిట్ క్యామ్తో వీడియో కాలింగ్, సోలార్ రిమోట్, కామ్ ఆన్బోర్డింగ్తో బిల్ట్-ఇన్-ఐఓటీ హబ్, ఆటో బ్రైట్నెస్ అడ్జస్ట్మెంట్ కోసం ఐఓటీ లైట్ సెన్సర్స్ నిజమైన లివింగ్ అనుభూతిని అందిస్తాయి. ఈసందర్భంగా శాంసంగ్ ఇండియా విజువల్ డిస్ ప్లే బిజినెస్ సీనియర్ వైస్ ప్రె సిడెంట్ మోహన్ దీప్ సింగ్ మాట్లాడుతూ... ఆధునిక భారతీయ వినియోగదారులు టెలివిజన్ కొనుగోలు చేసేటప్పుడు స్వచ్ఛమైన చిత్రం, ధ్వని నాణ్యత, మైమరపింపజేసే గేమింగ్ అనుభూతి, సులభంగా కనెక్ట్ అయ్యే జీవనాన్ని సులభతరం చేసే అధునాతన ఫీచర్స్ చూస్తారన్నారు. తమ కొత్త క్రిస్టల్ విజన్ 4కే యూహెచ్ టీవీ ఇవన్నింటినీ కలిగి ఉందన్నారు. అంతే కాకుండా వినియోగ దారుల అనుభూతిని మెరుగు పరిచేందుకు మల్టీ వాయిస్ అసిస్టెంట్, వీడియో కాలింగ్ వంటి అదనపు ఫీచర్స్ కూడా ఉన్నాయన్నారు. కొత్త లైనప్లో హెచ్ఆర్ (హై డైనమిక్ రేంజ్) కూడా ఉందన్నారు. ఇది వినియోగదారులను రిచ్ డార్క్, బ్రైట్ లైట్సును బెటర్ కాంట్రాస్ట్లు ఆస్వాదించే వెసులుబాటు కల్పిస్తుందన్నారు.

బిల్లు ఆమోదంలో పార్లమెంట్ జాప్యానికి నిరసనగా

ఇండోనేషియాలో డొమెస్టిక్ వర్కర్ల నిరశనలు



జకార్తా : ఇండోనేషియాలో ఇంటిపనివారలు తమకు రక్షణ కల్పించాలని కోరుతూ నిరాహార దీక్షకు దిగారు. జకార్తాలో పార్లమెంట్‌కు ఎదురుగా వేసిన శిబిరాల్లో దాదాపు 40మంది డొమెస్టిక్ వర్కర్స్ అలయన్స్‌కి చెందిన కార్యకర్తలు ఈ దీక్షలో పాల్గొన్నారు. ఇంటిపనివారల రక్షణకు సంబంధించిన బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడంలో జాప్యాన్ని వారు నిరసించారు. రాజధాని జకార్తాతో పాటూ ఇతర ప్రధాన నగరాల్లో సోమవారం నిరశనలు జరిగాయి. బిల్లు ఆమోదం పొందేవరకు ప్రతి రోజూ ఇలా నిరశన చేపడతామని డొమెస్టిక్ వర్కర్ల నేషనల్ అడ్వకసీ నెట్‌వర్క్‌కి చెందిన లీటా అంగ్రాయిని చెప్పారు. ప్రభుత్వం నుండి వారికెలాంటి రక్షణ వుండడం లేదని ఆమె విమర్శించారు. పనిమనుష్యుల రక్షణ బిల్లును తక్షణమే ఆమోదించి చట్టంగా మార్చాలని ఆమె పార్లమెంట్ సభ్యులను కోరారు. బిల్లు అమోదంలో జాప్యం జరిగిన కొద్దీ మరింతమంది వర్కర్లు తీవ్రమైన హింస, వివక్షలకు గురవుతార ని ఆమె హెచ్చరించారు. ఇండోనేషియా లో డొమెస్టిక్ వర్కర్లు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రతిబింబించేలా వారు గడియారాలు, నేప్‌కిన్స్, ఇతర పారిశుధ్య పరికరాలను ప్రదర్శించారు. హింస, అవమానాలు, వివక్ష, దూషణలు వంటి సమస్యలను పరిష్కరించేందుకు 2014లో డొమెస్టిక్ వర్కర్స్ బిల్లును పార్లమెంట్ సభ్యులు ప్రతిపాదించారు. అప్పటి నుండి కనీసం మూడుసార్లు ఈ బిల్లును ప్రాధాన్యతా జాబితాలో నుండి తొలగిస్తూనే వస్తున్నారు.

పరిమిత ఎడిషన్ ప్యాక్స్ కోసం భోళాశంకర్ బిస్లరీ భాగస్వామ్యం

నవతెలంగాణ-హైదరాబాద్ : అందరూ ఎంతో ఆసక్తిగా వేచి చూస్తున్న యాక్షన్ చిత్రం భోళాశంకర్ తో ప్రముఖ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ బిస్లరీ తన భాగస్వామ్యాన్ని ప్రకటించింది. భాగస్వామ్యంలో భాగంగా బిస్లరీ మూడు ఎస్ కెయులు - 500 మి.లీ, లీటరు, 2 లీటర్ల పరిమిత-ఎడిషన్ బాటిళ్లపై ఎగ్మాటిక్ సూపర్ స్టార్ చిరంజీవి చిత్రాలను బిస్లరీ అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ పరిమిత ఎడిషన్ బాటిళ్లు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మార్కెట్లలో అందుబాటులో ఉంటాయి. భాగస్వామ్యం గురించి బిస్లరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ లిమిటెడ్ మార్కెటింగ్ హెడ్ తుషార్ మాట్లాడుతూ.... మెగా-బ్లాక్బస్టర్లతో సమీకృత మార్కెటింగ్ ప్రచారాలను జారీ చేసేందుకు నిరంతరం చేస్తున్న ప్రయత్నాలు దక్షిణ భారత మార్కెట్లలో తమ బ్రాండ్ అనుబంధాన్ని పెంచుకునేందుకు సహాయపడిందన్నారు. భోళా శంకర్తో తమ తదుపరి భాగస్వామ్యాన్ని పంచుకునేందుకు, సూపర్ స్టార్ చిరంజీవి నటించిన పరిమిత ఎడిషన్ బాటిళ్లను విడుదల చేయడానికి తాము సంతోషిస్తున్నామని తెలిపారు. ఏకే ఎంటర్ టైన్మెంట్ నిర్మాత అనిల్ సుంకర మాట్లాడుతూ.... బిస్లరీతో భాగస్వామిగా, భోళా శంకర్ పరిమిత-ఎడిషన్ బాటిళ్లను విడుదల చేయడం పట్ల తాము సంతోషిస్తున్నామన్నారు. ఈ భాగస్వామ్యం వినియోగదారుల్లో ఉత్సాహాన్ని సృష్టించడం, సినిమా అనుభవాన్ని మరో స్థాయికి తీసుకువెళ్లడం ద్వారా భాగస్వామ్యానికి ఉత్సాహాన్ని కలిగించే సంపూర్ణ సమ్మేళనాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.

మా నాన్న బాంబులు వేసిన మాట వాస్తవమే..కానీ..



న్యూఢిల్లీ : కాంగ్రెస్ నాయకులు రాజేశ్ పైలట్‌పై బిజెపి ఐటీ సెల్ ఇన్‌ఛార్జ్ అమిత్ మాలవీయ చేసిన ఆరోపణలపై ఆయన కుమారుడు, కాంగ్రెస్ నేత సచిన్ పైలట్ స్పందించారు. తన తండ్రి బాంబులు వేసిన మాట వాస్తవమేనని, అయితే, మాలవీయ చెప్పిన సమాచారం తప్పని స్పష్టం చేశారు. '1966 మార్చి 5న మిజోరాం రాజధాని ఐజ్వాల్ పై అప్పటి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ పైలట్‌రాజేశ్ పైలట్, సురేశ్ కల్మాడీలు బాంబుల వర్షం కురిపించారు. అనంతరం ఆ ఇద్దరినీ కాంగ్రెస్ పార్టీ ఎంపీలను చేసి మంత్రి పదవులు కట్టబెట్టింది' అంటూ అమిత్ మాలవీయ ఇటీవలే ఓ ట్వీట్ చేశారు. దీనిపై స్పందించిన సచిన్ పైలట్.. మాలవీయ ఆరోపణలను ఖండించారు. తన తండ్రి బాంబులు వేసిన మాట వాస్తవమేనని, అయితే మాలవీయ చెప్పిన తేదీలు, వివరాలు తప్పని పేర్కొన్నారు. 'నిజమే మాలవీయ చెప్పినట్లు నా తండ్రి రాజేశ్ పైలట్ బాంబులు వేశారు. ఎయిర్ ఫోర్స్ పైలట్ గా 1971 ఇండో-పాక్ యుద్ధంలో పాల్గొన్నారు. తూర్పు పాకిస్థాన్ భూభాగంపై ఆయన బాంబులు వేశారు. వాస్తవానికి మా నాన్న 1966 అక్టోబర్ 29న ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో చేరారు. కావాలంటే సర్టిఫికెట్ చూసుకోండి' అని సచిన్ పైలట్ వివరించారు. ఈ మేరకు తన తండ్రి ఎయిర్‌ఫోర్స్‌లో జాయిన్ అయిన సర్టిఫికెట్ ను ట్వీట్‌కు జోడించారు.

పెద్ద మొత్తంలో నిషేధిత సిగరెట్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

నవతెలంగాణ-హైదరాబాద్ : గ్రాహక్ చేతన ట్రస్ట్ అందించిన సమాచారం, నిఘా సమాచారం ఆధారంగా స్థానిక పోలీసు అధికారులు నిర్వహించిన కార్యాచరణతో నిషిద్ధ కార్యకలాపాలకు అడ్డకట్ట పడింది. హైదరాబాద్, ముంబయి, గురుగ్రామ్, రణఘాట్ (పశ్చిమ బెంగాల్) వ్యాప్తంగా పోలీసు అధికారులు పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి పెద్ద మొత్తంలో నిషిద్ధ సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ కోసం ప్రధాన నిందితులపై ఎఫ్‌ఎస్‌ఐఆర్ నమోదు చేశారు. ఈ సంఘటనల గురించి గ్రాహక్ చేతన ట్రస్ట్ ప్రధాన ట్రస్టీ సురేష్ కౌశిక్ మాట్లాడుతూ... తాము అందించిన సమాచారం ఆధారంగా చట్టాన్ని అమలు చేయడం, దాడులు చేసి కేసులను నమోదు చేసినందుకు తాము పోలీసు అధికారులను అభినందిస్తున్నామన్నారు. ఈ కారణంతో నిషేధిత ఉత్పత్తుల వితరణ గొలుసుకట్టుకు అడ్డుకట్ట వేసేందుకు సహాయ పడుతుందన్నారు. భారతదేశంలో నకిలీ, నిషిద్ధ ఉత్పత్తులపై వినియోగదారుల అవగాహన కల్పించడం, దానిపై జాగృతి కల్పించేందుకు తాము కట్టుబడి ఉన్నామన్నారు. చట్టవిరుద్ధమైన సిగరెట్ వ్యాపారం అనేది ప్రజారోగ్యానికి, సమాజానికి తీవ్రమైన ముప్పును వృద్ధి చేయడంతో పాటు ప్రభుత్వం పన్ను ఆదాయాన్ని కోల్పోయేలా చేస్తుందన్నారు. చట్టబద్ధమైన వ్యాపారాలకు నష్టం వస్తాయన్నారు. వినియోగదారులు క్రమబద్ధీకరించని ఉత్పత్తులు లభిస్తాయన్నారు. అందువల్ల అక్రమ సిగరెట్ వ్యాపారాన్ని ఎదుర్కొనవలసిన అవసరం ఉందన్నారు. కఠినమైన చర్యలు తీసుకోవడం ద్వారా ముప్పును నిర్మూలించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.



ఏపీలో కుదిరిన విద్యుత్ పిఆర్‌సి

అగ్రిమెంట్‌పై జెఎసి, యాజమాన్యం సంతకాలు

కాంట్రాక్టు ఉద్యోగులకు నిరాశ

అమరావతి : విద్యుత్ ఉద్యోగులు, ప్రభుత్వం మధ్య వేతన సవరణ ఒప్పంద (పిఆర్‌సి) అగ్రిమెంట్ కుదిరింది. ప్రభుత్వం ప్రతిపాదించిన పేస్కేల్‌ను ఆమోదిస్తూ విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు సంతకాలు చేశారు. ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధర్‌బాబు ఆధ్వర్యంలో విద్యుత్ సౌధలో బుధవారం రాత్రి వరకు చర్చలు జరిగాయి. ప్రభుత్వం ప్రతిపాదించిన సింగిల్ మాస్టర్ పేస్కేల్‌కు ఆమోదం తెలుపుతూ జెఎసి నాయకులు సంతకాలు చేశారు. ఫిట్‌మెంట్ 8 శాతానికి ఒప్పుకున్నారు. పెన్షనర్లు, వారి కుటుంబాలకు కూడా ఫిట్‌మెంట్ వర్తిస్తుంది. పిఆర్‌సి బెనిఫిట్స్, సవరించిన వేతనం 2022 ఏప్రిల్ 1 నుంచి అమలు కానున్నాయి. జెఎసి నాయకులు ప్రతిపాదించిన పాత ఇంక్రిమెంట్లకు ప్రభుత్వం ఒప్పుకుంది. పేస్కేల్‌లో అనామలీస్ ఉంటే సరిచేసేందుకు ట్రాన్స్‌కో జెఎమ్‌డి నేతృత్వంలోని మూడు డిస్కమ్‌ల సిఎమ్‌డిలతో హెచ్‌ఆర్ కమిటీ ఏర్పాటు చేస్తామని విజయానంద్ ప్రకటించారు. బుధవారం జరిగిన ఒప్పంద పత్రాలపై జెన్‌కో ఎమ్‌డి చక్రధర్‌బాబు, డైరెక్టర్ సయ్యద్ రఫీ, ట్రాన్స్‌కో జెఎమ్‌డి మల్లారెడ్డి, ఫైనాన్స్ డైరెక్టర్ వీరభద్రారెడ్డి, సిపిడిసిఎల్ సిఎమ్‌డి పద్మ జనార్ధన్‌రెడ్డి, ఇపిడిసిఎల్ సిఎమ్‌డి పృథ్వీతేజ్, ఎస్‌పిడిసిఎల్ సిఎమ్‌డి సంతోష్‌రావు, ఉద్యోగ సంఘాల తరపున జెఎసి ఛైర్మన్ చంద్రశేఖర్, కన్వీనర్ సాయికృష్ణ, వైఎస్‌ఆర్‌టిఎఫ్ నుంచి మహేశ్వరరెడ్డి, ఎస్‌సి, ఎస్‌టి అసోసియేషన్ నాయకులు కిరణ్ ఒప్పందాలపై సంతకాలు చేశారు.

కాంట్రాక్టు ఉద్యోగులకు 2018 పిఆర్‌సి

కొత్త పిఆర్‌సి ఒప్పందంలో కాంట్రాక్టు ఉద్యోగులకు నిరాశ మిగిలింది. విద్యుత్ సంస్థల్లో సుమారు 60వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిలో 30వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులు. ఏదైనా పిఆర్‌సిని అమలు చేసే సమయంలో రెగ్యులర్ ఉద్యోగులతో పాటు వీరికి కూడా కొంత పెంచి రాష్ట్ర ప్రభుత్వాలు ఒకేసారి అమలు చేస్తాయి. అయితే ఈసారి రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులకు ఎలాంటి వేతన పెంపు చేయలేదు. 2018 పిఆర్‌సి అంటే పాత వేతనంపై కేవలం 2 శాతం మాత్రమే పెంచింది. పెంచిన వేతనాన్ని కూడా పిఆర్‌సి అమలు తేదీ 2022 ఏప్రిల్ 1 నుంచి కాకుండా ఆగస్టు నుంచి పెంచుతామని ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఉత్తర్వులు విడుదల చేశారు.

ఒప్పందానికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ మధ్య జరిగిన పిఆర్‌సి ఒప్పందానికి వ్యతిరేకంగా ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ సంతకాల సేకరణ చేపట్టనుంది. కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఈ ఒప్పందం జరిగిందని, ఇది తప్పుడు వేతన ఒప్పందమని స్ట్రగుల్ కమిటీ భావిస్తోంది. దీనిని అడ్డుకునే ప్రయత్నంలో భాగంగా రెగ్యులర్, కాంట్రాక్టు ఉద్యోగుల నుంచి సంతకాల సేకరణ చేపడుతుంది. అనంతరం ఈ సంతకాలను కార్మిక శాఖకు అందించనుంది. ప్రస్తుత పిఆర్‌సిపై అన్ని తరగతుల ఉద్యోగులు ఆగ్రహంగా ఉన్నారు. కొత్త వేతనం అమలు చేస్తే వేతనాలు పెరగాలని, కానీ ప్రభుత్వం రివర్స్ పిఆర్‌సి ఇచ్చిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంతకాల సేకరణతో పాటు చలో విజయవాడ కార్యక్రమాన్ని కూడా స్ట్రగుల్ కమిటీ నిర్వహించేందుకు సన్నద్ధమవుతోంది.

హిందూ యువతితో బయటికి వెళ్లాడని...

ముస్లిం యువకుడిపై మతోన్మాదుల దాడి



ముంబయి : హిందూ యువతితో బయటికి వెళ్లడమే ఆ ముస్లిం యువకుడు చేసిన నేరం. అంతే...మతోన్మాదులు పెట్రేగిపోయారు. ముంబయి లోని బాంద్రా టెర్మినస్ రైల్వే స్టేషన్‌లో అతనిపై దాడి చేసి చితకబాదారు. ఆ సమయంలో జై శ్రీరాం, లవ్ జిహాదీని ఆపండి అంటూ నినాదాలు చేశారు. యువకుడిపై దాడి చేయవద్దని ఆ బాలిక వేడుకుంటున్నా వారు కనికరం చూపలేదు. ఈ సంఘటన గత నెలలోనే జరిగినప్పటికీ మంగళవారం దానికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది. దుండగులు ఆ యువకుడిపై దాడి చేసి కొట్టి ఆ తర్వాత పోలీస్ స్టేషన్‌కు తీసికెళ్లారు.

ఈ ఘటన జూలై 21న జరిగిందని డీసీపీ దీక్షిత్ చెప్పారు. అయితే అది రైల్వే స్టేషన్‌లో జరిగినందున రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చామని తెలిపారు. రైల్వే పోలీసుల పరిధిలోని కేసు కావడంతో తాము కేసు నమోదు చేయలేదని వివరించారు. పోలీసుల కథనం ప్రకారం... యువతీ యువకులు తమ తమ ఇళ్లలో ఎవరికీ చెప్పకుండా బయటికి వచ్చారు. దీంతో యువకుడిపై కిడ్నాప్ కేసు నమోదు చేశారు.

వారు రైలులో ముంబయి నుండి పరారయ్యేందుకు ప్రయత్నించగా ఈ విషయం యువతి బంధువులకు తెలిసింది. దీంతో వారు తమ బలగంతో రైల్వే స్టేషన్‌కు చేరుకొని యువకుడిపై దాడి చేశారు.

నిధుల కొరత రాకూడదు


- ఆర్థిక పరిస్థితిపై సమీక్షలో ఏపీ సీఎం ఆదేశం



అమరావతి : రాష్ట్ర ఖజానాకు నిధుల కొరత ఎటువంటి పరిస్థితుల్లోనూ రాకూడదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. వివిధ ఆదాయ వనరుల శాఖల అధికారులతో బుధవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిధుల కొరత రాకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వస్తున్న ఆదాయం, పలు కార్యక్రమాలకు చేస్తున్న వ్యయంపై అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా వాణిజ్య పన్నుల శాఖ, మద్యం శాఖల ద్వారా వచ్చే ఆదాయంపై లోతుగా చర్చించినట్లు తెలిసింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాలకు నిధుల కొరత రాకుండా చూడటానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా సిఎం సూచించారు. ఇది ఎన్నికల ఏడాదన్న అంశాన్ని కూడా ప్రత్యేకంగా దృష్టిలో ఉంచుకోవాలని చెప్పినట్లు తెలిసింది. అనంతరం ఆర్థిక సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు పూర్తయిన సందర్భంగా ఆదాయ, వ్యయాలపై కూడా అధికారులు కూడా ముఖ్యమంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కేంద్రం ద్వారా వస్తున్న నిధులు, రిజర్వ్‌బ్యాంకు నుంచి ప్రభుత్వ సెక్యూరిటీల వేలం ద్వారా సేకరించిన రుణాలు కలిపి మొత్తం ఆదాయ పరిస్థితులను వివరించారు. అయితే ఆదాయం కన్నా వ్యయం ఎక్కువగా ఉన్నట్లు లెక్కలు తేలాయని సమాచారం. ఈ లోటును ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్ ద్వారా భర్తీ చేస్తామని అధికారులు చెప్పినట్లు తెలిసింది. ఈ సందర్భంలో సైతం ఎన్నికల ఏడాది అంశాన్ని సిఎం ప్రస్తావించినట్లు సమాచారం. ఎట్టి పరిస్థితుల్లోనూ సంక్షేమ పథకాలకు నిధులు సమకూర్చాలని చెప్పారు. . ఇదే సమయంలో మద్యం అమ్మకాలు, తద్వారా సమకూరుతున్న ఆదాయంపైనా ఆ శాఖ అధికారులు వివరించారు. మద్యం అమ్మకాలు తగ్గినట్లు తేలినా, ఆదాయం మాత్రం పెరిగిందని అబ్కారీ అధికారులు వివరించారు.కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై కూడా ముఖ్యమంత్రి వాకబు చేసినట్లు తెలిసింది. ఏయే పథకాలకు ఎంత రావాల్సి ఉంది, అందులో ఇప్పటివరకు వచ్చిన నిధులు ఎంత అన్నది ఆర్థిక శాఖ అధికారులు వివరించారు. ఇంకా రావాల్సిన నిధులపై ఫోకస్ పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ భేటీలో ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రావత్‌తోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ విజన్ వినాశకరం

సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు



అమరావతి : తెలుగుదేశం పార్టీ విశాఖలో ప్రకటించిన విజన్ 2047 వినాశకరమైందని, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడేది కాదని సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు విమర్శించారు. బుధవారం విజయవాడలో ఆ పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి బిజెపి చేసిన ద్రోహాన్ని ఎండగట్టారు. విజన్ 2020 తర్వాత వ్యవస్థ సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం పెరిగాయని అయినా పాలకులు పాఠం నేర్చుకోవడం లేదని తెలిపారు. విజన్ 2047ని కొత్త సీసాలో పాత సారాగా ఆయన అభివర్ణించారు. ప్రత్యేక హోదా ఇవ్వకుండా, విభజన హామీలు అమలు జరపకుండా, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరిస్తూ రాష్ట్రానికి వెన్నుపోటు పొడుస్తుంటే వైసిపి, టిడిపిలు బిజెపిని ఎలా బలపరుస్తున్నాయని ప్రశ్నించారు. ఒకవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానంటూ వాగ్దానాలు చేసే చంద్రబాబు నాయుడు ప్రైవేటీకరణ విధానాలను అమలు చేయాలని, విద్యాసంస్థలను కుదించాలని, విద్యుత్ సంస్కరణలను కొనసాగించాలని తన విజన్ 2047లో చెప్పడం ప్రజా ప్రయోజనాలకు, రాష్ట్రాభివృద్ధికి తీవ్ర విఘాతం కలిగిస్తుందని పేర్కొన్నారు. పి4 విధానంలో ప్రజల పాత్ర ఒక భ్రమ అని, సహజ వనరులను దోచుకోవడానికే పి4 విధానం తోడ్పడుతుందని విమర్శించారు. వైసిపి విధానాలు రాష్ట్రాభివృద్ధిని దెబ్బతీశాయని, దానికి ప్రత్యామ్నాయంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని చెబుతున్న చంద్రబాబు నాయుడు గత విధానాలనే అనుసరించడం, అభివృద్ధికి ఎలా దోహదపడుతుందో చెప్పాలన్నారు. బిజెపి కేంద్రంలో అనుసరించే విధానాలనే రాష్ట్రంలో వైసిపి అనుసరిస్తున్నదని, ఈ రెండు విధానాలకు తెలుగుదేశం పార్టీ ప్రకటించిన విజన్‌కు ఏ మాత్రమూ భిన్నం కాదని అన్నారు. గతం నుండి పాఠాలు నేర్చుకోకుండా, పాచిపోయిన పాత విధానాలనే అమలు చేసి రాష్ట్రాన్ని సుడిగుండంలోకి నెట్టొద్దని, టిడిపి తన విధానాలపై పునరాలోచన చేసి రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి, యువతరం భవిష్యత్‌కి తోడ్పడే ప్రత్యామ్నాయ విధానాలు తీసుకోవాలని, ప్రపంచంలో మారుతున్న కొత్త పరిస్థితులను అధ్యయనం చేయాలని శ్రీనివాసరావు సూచించారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపిని మట్టి కరిపించాలని, బిజెపిని ప్రత్యక్షంగా, పరోక్షంగా బలపరిచే మిత్రులకు కూడా మద్దతు ఇవ్వొద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో సిపిఎం ప్రజా పునాదిని విస్తరించుకోవడానికి, పార్టీ బలపడటానికి సూచనలు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, వై వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉపకారవేతనాలు పెంచండి

- మంత్రి హరీశ్‌రావు హెూమియో వైద్యవిద్యార్థుల పోస్ట్ కార్డులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తమకు ఉపకారవేతనాలు పెంచాలని కోరుతూ హైదరాబాద్ రామాంతపూర్‌లోని హెూమియో కళాశాల పీజీ విద్యార్థులు, హౌస్ సర్జన్లు డిమాండ్ చేశారు. గత 22 రోజుల నుంచి విధులను బహిష్కరించి ఆస్పత్రి ప్రాంగణంలో నిరసన తెలుపుతున్న వారు బుధవారం మంత్రి హరీశ్ రావుకు పోస్టు కార్డులపై తమ డిమాండ్‌లను రాసి పోస్ట్ చేశారు.

ప్రతి రెండేండ్లకు ఒకసారి ఉపకారవేతనాలను పెంచాల్సి ఉన్నప్పటికీ తెలంగాణ వచ్చినప్పటి నుంచి పెంచలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణ చరిత్ర మహోన్నతం

ఉన్నత విద్యామండలి ఛైర్మెన్ లింబాద్రి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ చరిత్ర మహోన్నతమైనదని ఉన్నత విద్యామండలి ఛైర్మెన్ ఆర్ లింబాద్రి అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో చరిత్రకారులు అడపా సత్యనారాయణ, ద్యావనపల్లి సత్యనారాయణ రచించిన 'తెలంగాణ చరిత్ర' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లింబాద్రి మాట్లాడుతూ తెలంగాణ సమాజం ఆది నుంచి మత సామరస్యం, మానవీయ విలువలకు కేంద్రంగా నిలిచిందని చెప్పారు. భారతదేశ చరిత్ర పటంలో తెలంగాణ చరిత్ర అజరామరమైందని అన్నారు. రాష్ట్ర అవతరణ తర్వాత చరిత్రను వెలికితీసే కృషి ముమ్మరంగా కొనసాగుతున్నదని వివరించారు. తెలంగాణ చరిత్ర, కళలు, సాహిత్యం, ఈ నేలపై ఎగిసిన విప్లవాలు, ఉద్యమాల సమగ్ర చరిత్ర అవగాహన చేసుకుంటేనే భవిష్యత్ పునర్నిర్మాణం శక్తివంతంగా ఉంటుందన్నారు. ప్రధానంగా పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారికి ఈ గ్రంథం ఉపయోగపడుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని తర్వాత తరాలకు అందజేయాలంటే చరిత్ర, సంస్కృతిని నిక్షిప్తం చేసి అందచేయాల్సిన అవసరముందన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) ఉపకులపతి డి రవీందర్ యాదవ్ మాట్లాడుతూ మొదట దీన్ని ఆంగ్లంలో, ఇప్పుడు తెలుగులో అందించటం వల్ల చరిత్ర విద్యార్థులకు ఎంతగానో ఉపకరిస్తుందని చెప్పారు. తెలంగాణ సాహిత్య అకాడమి ఛైర్మెన్ జూలూరు గౌరీ శంకర్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం అనంతరం ఎంతో సాహిత్యం వెలువడుతున్నప్పటికీ చరిత్ర, సంస్కృతి, ఉద్యమాల విషయంలో ఇది ఒక అద్భుతమైన గ్రంథమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మెన్లు వి వెంకటరమణ, ఎస్‌కే మహమూద్, ప్రొఫెసర్ రమణ నాయక్, తెలంగాణ ఇంజనీర్ల జేఏసీ ఛైర్మెన్ తన్నీరు వెంకటేశం, పుస్తక రచయితలు అడపా సత్యనారాయణ, ద్యావనపల్లి సత్యనారాయణ, పబ్లిషర్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఏడు విప్లవాత్మక లైట్వెయిట్ 4డబ్ల్యూడీ ట్రాక్టర్ల విడుదల



నవతెలంగాణ : మహీంద్రా గ్రూప్లో భాగమైన మహీంద్రా ట్రాక్టర్స్, భవిష్యత్ - సిద్ధమైన ట్రాక్టర్ల శ్రేణి- మహీంద్రా ఓజేఏ ను విడుదల చేసింది. ఏడు విప్లవాత్మక లైట్వెయిట్ 4డబ్ల్యూడీ ట్రాక్టర్లను విడుదల చేయడంతో వ్యవసాయాన్ని సంపూర్ణంగా మార్చేందుకు మహీంద్రా ఓజేఏ సిద్ధ మైంది. ఈసందర్భంగా కొత్త ఓజేఏ ట్రాక్టర్ శ్రేణిని విడుదల చేయడంపై మహీంద్రా అండ్ మహీంద్రా ఫార్మ్ ఎక్విప్మెంట్ సెక్టార్ ప్రెసిడెంట్ హేమంత్ సిక్కా మాట్లాడుతూ... కొత్త ఓజేఏ శ్రేణి తేలికపాటి ట్రాక్టర్లు శక్తి పవర్ హౌస్, ఇది ప్రగతిశీల రైతుల ను లక్ష్యంగా చేసుకుందన్నారు. ఓజేఏ ట్రాక్టర్లు మహీంద్రాకు గ్లోబల్ ట్రాక్టర్ పరిశ్రమలో 25 శాతం అవసరాలు తీర్చడంలోస హాయ పడ్డాయన్నారు. అదే సమయంలో యూరప్, ఎసెన్ వంటి కొత్త మార్కెట్లను తెరుస్తున్నాయన్నారు. మహీంద్ర అం డ్ మహీంద్రా లిమిటెడ్ ఫార్మ్ డివిజన్ సీఈఓ విక్రమ్ వాఘ్ మా ట్లాడుతూ... 4డబ్ల్యూడీ సామర్థ్యాలను ప్రామాణికంగా విడుద ల చేసిన ఈ ట్రాక్టర్లు వేగంగా అభివృద్ధి చెందుతున్న విభాగాల్లో మరింతగా చొచ్చుకుపోవడానికి తమకు వీలు కల్పిస్తుంద న్నారు. మూడు అధునాతన టెక్నాలజీ ప్యాక్ లను ఇవి కలిగి ఉన్నాయన్నారు. అవి పీఆర్డీ జేఏ, మై ఓజేఏ, రోబ్ ఓజేఏ, ఓజేఏ ప్రత్యేకంగా జహీరాబాద్లో తయారు చేయబడుతుంద న్నారు. అక్టోబర్ నుండి భారతదేశంలోని వినియోగదారులకు ఈ శ్రేణి అందుబాటులో ఉంటుందన్నారు.

బాలికలకు విద్యను నిరాకరిస్తున్న తాలిబన్ పాలకులను ఐసిసి విచారించాలి

ఐక్యరాజ్య సమితి ప్రత్యేక దూత గార్డన్ బ్రౌన్

ఐక్యరాజ్య సమితి : ఆఫ్ఘన్ బాలికలు, మహిళలకు విద్య, ఉపాధిని నిరాకరిస్తూ తాలిబన్ నేతలు పాల్పడిన నేరాలకు గానూ వారిని అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం (ఐసిసి) ప్రాసిక్యూట్ చేయాలని అంతర్జాతీయ విద్యా విభాగానికి ఐక్యరాజ్య సమితి ప్రత్యేక దూత గార్డన్ బ్రౌన్ పేర్కొన్నారు. తాలిబన్లు ఆఫ్ఘనిస్తాన్‌ను స్వాధీనం చేసుకుని 15వ తేదీతో రెండేళ్ల పూర్తయింది. ఈ సందర్భంగా ఆయన ఆన్‌లైన్ పత్రికా సమావేశంలో మాట్లాడారు.

ఈనాడు ప్రపంచంలో మహిళలు, బాలిక హక్కులు తీవ్రంగా ఉల్లంఘించబడుతున్నాయంటే అందుకు పాలకులే బాధ్యత వహించాలని అన్నారు. విద్య, ఉపాధిలను నిరాకరించడమంటే అది లింగ వివక్ష కిందకు వస్తుందని, దాన్ని మానవాళికి వ్యతిరేకంగా జరిగిన నేరంగా చూడాల్సి వుంటుందని అన్నారు. ఈ మేరకు ఐసిసి ప్రాసిక్యూటర్ కరీమ్ ఖాన్‌కు లీగల్ ఒపీనియన్‌ను పంపినట్లు చెప్పారు. అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం ఈ అంశంపై దర్యాప్తు జరపాలని కోరారు. 1996 నుండి 2001 వరకు ఆఫ్ఘనిస్తాన్‌ను పాలించినపుడు కూడా తాలిబన్లు ఇలాగే ఇస్లామిక్ చటాద్దనికి కఠినమైన భాష్యం చెబుతూ మహిళలపై ఆంక్షలు విధించారు.

ఆరవ గ్రేడ్ తర్వాత ఆడపిల్లలు స్కూలుకు వెళ్లరాదని, ఉద్యోగాలు చేయకూడదని, బహిరంగ ప్రదేశాలకు, జిమ్‌లకు, బ్యూటీ సెలూన్లకు వారు వెళ్లరాదని నిషేధం విధించారు. కాందహార్‌లో తాలిబన్ సుప్రీం నేత హిబతుల్లా అఖుంద్జాను కలిసేందుకు ముస్లిం మత పెద్దల ప్రతినిధి బృందాన్ని పంపాల్సిందిగా బ్రౌన్ ముస్లిం దేశాలను కోరారు. మహిళలకు విద్య, ఉపాధులను నిషేధించాలని ఖురాన్‌లో ఎక్కడా పేర్కొనలేదని ఆయనకు వివరించాలని, వెంటనే ఆ నిషేధాన్ని ఎత్తివేయాలని కోరాలని ఆయన సూచించారు. తాలిబన్ల ప్రభుత్వంలోనే ఈ అంశంపై చీలిక వున్నట్లు కనిపిస్తోందని అన్నారు. విద్యా శాఖలో, ప్రభుత్వంలో చాలా మంది బాలికల విద్యా హక్కులు పునరుద్ధరించాలని కోరుకుంటున్నారని అన్నారు. ఇదిలావుండగా, బాలికల విద్యపై ప్రస్తుతమున్న నిషేధం కొనసాగుతుందని తాలిబన్ల ముఖ్య ప్రతినిధి స్పష్టం చేశారు.

కృష్ణ జన్మభూమి వద్ద నిర్మాణాల తొలగింపునకు బ్రేక్



న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లోని మధురలో ఉన్న శ్రీకృష్ణ జన్మభూమి సమీపంలో నాయి బస్తీలో రైల్వేశాఖ తొలగిస్తున్న అక్రమ నిర్మాణాల ప్రక్రియను నిలిపేయాలని సుప్రీంకోర్టు బుధవారం ఆదేశాలు జారీ చేసింది. పది రోజులపాటు కూల్చివేత ప్రక్రియను నిలుపుదల చేయాలని కోర్టు తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. 66 ఏళ్ల యాకుబ్ షా వేసిన పిటిషన్ ఆధారంగా కోర్టు ఈ తీర్పునిచ్చింది. నాయి బస్తీ ప్రాంతంలో తమ కుటుంబాలు 1,880 నుంచి నివసిస్తున్నట్లు పిటిషన్‌లో తెలిపారు. ఆగస్టు 9 నుంచి రైల్వేశాఖ తొలగింపు ప్రక్రియ చేపట్టింది. ఈ కేసులో వచ్చే వారం మళ్లీ వాదనలు కొనసాగనున్నాయి. షా తరపున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ చంద్ర సేన్ వాదిస్తున్నారు. కౌశిక్ చౌదరీ, రాధా తార్కర్, ఆరన్ షాలు న్యాయవాదులుగా ఉన్నారు.

వీడియో కాలింగ్ అండ్ ఐఓటీతో కూడిన క్రిస్టల్ విజన్ 4కే యూహెచ్డీ టీవీని లాంచ్ చేసిన శాంసంగ్

నవతెలంగాణ-హైదరాబాద్ : 17 ఏళ్లుగా గ్లోబల్ నెం.1 టెలివిజన్ బ్రాండ్గా నిలిచిన శాంసంగ్, భారతదేశంలో తన క్రిస్టల్ విజన్ 4కే యూహెచ్ డీ టీ వీని లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. క్రిస్టల్ యూహెచీ టీవీ లైనప్లో కొత్తగా చేరిన ఈ టీవీలో మల్టీ వాయిస్ అసిస్టెంట్, స్లిమ్ఫిట్ క్యామ్తో వీడియో కాలింగ్, సోలార్ రిమోట్, కామ్ ఆన్బోర్డింగ్తో బిల్ట్-ఇన్-ఐఓటీ హబ్, ఆటో బ్రైట్నెస్ అడ్జస్ట్మెంట్ కోసం ఐఓటీ లైట్ సెన్సర్స్ నిజమైన లివింగ్ అనుభూతిని అందిస్తాయి. ఈసందర్భంగా శాంసంగ్ ఇండియా విజువల్ డిస్ ప్లే బిజినెస్ సీనియర్ వైస్ ప్రె సిడెంట్ మోహన్ దీప్ సింగ్ మాట్లాడుతూ... ఆధునిక భారతీయ వినియోగదారులు టెలివిజన్ కొనుగోలు చేసేటప్పుడు స్వచ్ఛమైన చిత్రం, ధ్వని నాణ్యత, మైమరపింపజేసే గేమింగ్ అనుభూతి, సులభంగా కనెక్ట్ అయ్యే జీవనాన్ని సులభతరం చేసే అధునాతన ఫీచర్స్ చూస్తారన్నారు. తమ కొత్త క్రిస్టల్ విజన్ 4కే యూహెచ్ టీవీ ఇవన్నింటినీ కలిగి ఉందన్నారు. అంతే కాకుండా వినియోగ దారుల అనుభూతిని మెరుగు పరిచేందుకు మల్టీ వాయిస్ అసిస్టెంట్, వీడియో కాలింగ్ వంటి అదనపు ఫీచర్స్ కూడా ఉన్నాయన్నారు. కొత్త లైనప్లో హెచ్ఆర్ (హై డైనమిక్ రేంజ్) కూడా ఉందన్నారు. ఇది వినియోగదారులను రిచ్ డార్క్, బ్రైట్ లైట్సును బెటర్ కాంట్రాస్టు ఆస్వాదించే వెసులుబాటు కల్పిస్తుందన్నారు.

బిల్లు ఆమోదంలో పార్లమెంట్ జాప్యానికి నిరసనగా

ఇండోనేషియాలో డొమెస్టిక్ వర్కర్ల నిరశనలు



జకార్తా : ఇండోనేషియాలో ఇంటిపనివారలు తమకు రక్షణ కల్పించాలని కోరుతూ నిరాహార దీక్షకు దిగారు. జకార్తాలో పార్లమెంట్‌కు ఎదురుగా వేసిన శిబిరాల్లో దాదాపు 40మంది డొమెస్టిక్ వర్కర్స్ అలయన్స్‌కి చెందిన కార్యకర్తలు ఈ దీక్షలో పాల్గొన్నారు. ఇంటిపనివారల రక్షణకు సంబంధించిన బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడంలో జాప్యాన్ని వారు నిరసించారు. రాజధాని జకార్తాతో పాటూ ఇతర ప్రధాన నగరాల్లో సోమవారం నిరశనలు జరిగాయి. బిల్లు ఆమోదం పొందేవరకు ప్రతి రోజూ ఇలా నిరశన చేపడతామని డొమెస్టిక్ వర్కర్ల నేషనల్ అడ్వకసీ నెట్‌వర్క్‌కి చెందిన లీటా అంగ్రాయిని చెప్పారు. ప్రభుత్వం నుండి వారికెలాంటి రక్షణ వుండడం లేదని ఆమె విమర్శించారు. పనిమనుష్యుల రక్షణ బిల్లును తక్షణమే ఆమోదించి చట్టంగా మార్చాలని ఆమె పార్లమెంట్ సభ్యులను కోరారు. బిల్లు అమోదంలో జాప్యం జరిగిన కొద్దీ మరింతమంది వర్కర్లు తీవ్రమైన హింస, వివక్షలకు గురవుతార ని ఆమె హెచ్చరించారు. ఇండోనేషియాలో డొమెస్టిక్ వర్కర్లు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రతిబింబించేలా వారు గడియారాలు, నేప్‌కిన్స్, ఇతర పారిశుధ్య పరికరాలను ప్రదర్శించారు. హింస, అవమానాలు, వివక్ష, దూషణలు వంటి సమస్యలను పరిష్కరించేందుకు 2014లో డొమెస్టిక్ వర్కర్స్ బిల్లును పార్లమెంట్ సభ్యులు ప్రతిపాదించారు. అప్పటి నుండి కనీసం మూడుసార్లు ఈ బిల్లును ప్రాధాన్యతా జాబితాలో నుండి తొలగిస్తూనే వస్తున్నారు.

పరిమిత ఎడిషన్ ప్యాక్స్ కోసం భోళాశంకర్ బిస్లరీ భాగస్వామ్యం

నవతెలంగాణ-హైదరాబాద్ : అందరూ ఎంతో ఆసక్తిగా వేచి చూస్తున్న యాక్షన్ చిత్రం భోళాశంకర్ తో ప్రముఖ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ బిస్లరీ తన భాగస్వామ్యాన్ని ప్రకటించింది. భాగస్వామ్యంలో భాగంగా బిస్లరీ మూడు ఎస్ కెయులు - 500 మి.లీ, లీటరు, 2 లీటర్ల పరిమిత-ఎడిషన్ బాటిళ్లపై ఎగ్మాటిక్ సూపర్ స్టార్ చిరంజీవి చిత్రాలను బిస్లరీ అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ పరిమిత ఎడిషన్ బాటిళ్ల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మార్కెట్లలో అందుబాటులో ఉంటాయి. భాగస్వామ్యం గురించి బిస్లరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ లిమిటెడ్ మార్కెటింగ్ హెడ్ తుషార్ మాట్లాడుతూ.... మెగా-బ్లాక్బస్టర్లతో సమీకృత మార్కెటింగ్ ప్రచారాలను జారీ చేసేందుకు నిరంతరం చేస్తున్న ప్రయత్నాలు దక్షిణ భారత మార్కెట్లలో తమ బ్రాండ్ అనుబంధాన్ని పెంచుకునేందుకు సహాయపడిందన్నారు. భోళా శంకర్తో తమ తదుపరి భాగస్వామ్యాన్ని పంచుకునేందుకు, సూపర్ స్టార్ చిరంజీవి నటించిన పరిమిత ఎడిషన్ బాటిళ్లను విడుదల చేయడానికి తాము సంతోషిస్తున్నామని తెలిపారు. ఏకే ఎంటర్ టైన్మెంట్ నిర్మాత అనిల్ సుంకర మాట్లాడుతూ.... బిస్లరీతో భాగస్వామిగా, భోళా శంకర్ పరిమిత-ఎడిషన్ బాటిళ్లను విడుదల చేయడం పట్ల తాము సంతోషిస్తున్నామన్నారు. ఈ భాగస్వామ్యం వినియోగదారుల్లో ఉత్సాహాన్ని సృష్టించడం, సినిమా అనుభవాన్ని మరో స్థాయికి తీసుకువెళ్లడం ద్వారా భాగస్వామ్యానికి ఉత్సాహాన్ని కలిగించే సంపూర్ణ సమ్మేళనాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.

మా నాన్న బాంబులు వేసిన మాట వాస్తవమే..కానీ..



న్యూఢిల్లీ : కాంగ్రెస్ నాయకులు రాజేశ్ పైలట్‌పై బిజెపి ఐటీ సెల్ ఇన్‌ఛార్జ్ అమిత్ మాలవీయ చేసిన ఆరోపణలపై ఆయన కుమారుడు, కాంగ్రెస్ నేత సచిన్ పైలట్ స్పందించారు. తన తండ్రి బాంబులు వేసిన మాట వాస్తవమేనని, అయితే, మాలవీయ చెప్పిన సమాచారం తప్పని స్పష్టం చేశారు. '1966 మార్చి 5న మిజోరాం రాజధాని ఐజ్వాల్ పై అప్పటి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ పైలట్‌రాజేశ్ పైలట్, సురేశ్ కల్మాడీ లు బాంబుల వర్షం కురిపించారు. అనంతరం ఆ ఇద్దరినీ కాంగ్రెస్ పార్టీ ఎంపీలను చేసి మంత్రి పదవులు కట్టబెట్టింది' అంటూ అమిత్ మాలవీయ ఇటీవలే ఓ ట్వీట్ చేశారు. దీనిపై స్పందించిన సచిన్ పైలట్.. మాలవీయ ఆరోపణలను ఖండించారు. తన తండ్రి బాంబులు వేసిన మాట వాస్తవమేనని, అయితే మాలవీయ చెప్పిన తేదీలు, వివరాలు తప్పని పేర్కొన్నారు. 'నిజమే మాలవీయ చెప్పినట్లు నా తండ్రి రాజేశ్ పైలట్ బాంబులు వేశారు. ఎయిర్ ఫోర్స్ పైలట్ గా 1971 ఇండో-పాక్ యుద్ధంలో పాల్గొన్నారు. తూర్పు పాకిస్థాన్ భూభాగంపై ఆయన బాంబులు వేశారు. వాస్తవానికి మా నాన్న 1966 అక్టోబర్ 29న ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో చేరారు. కావాలంటే సర్టిఫికెట్ చూసుకోండి' అని సచిన్ పైలట్ వివరించారు. ఈ మేరకు తన తండ్రి ఎయిర్‌ఫోర్స్‌లో జాయిన్ అయిన సర్టిఫికెట్ ను ట్వీట్‌కు జోడించారు.

పెద్ద మొత్తంలో నిషేధిత సిగరెట్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

నవతెలంగాణ-హైదరాబాద్ : గ్రాహక్ చేతన ట్రస్ట్ అందించిన సమాచారం, నిఘా సమాచారం ఆధారంగా స్థానిక పోలీసు అధికారులు నిర్వహించిన కార్యాచరణతో నిషిద్ధ కార్యకలాపాలకు అడ్డకట్ట పడింది. హైదరాబాద్, ముంబయి, గురుగ్రామ్, రణఘాట్ (పశ్చిమ బెంగాల్) వ్యాప్తంగా పోలీసు అధికారులు పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి పెద్ద మొత్తంలో నిషిద్ధ సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ కోసం ప్రధాన నిందితులపై ఎఫ్ఎస్ఐఆర్ నమోదు చేశారు. ఈ సంఘటనల గురించి గ్రాహక్ చేతన ట్రస్ట్ ప్రధాన ట్రస్టీ సురేష్ కౌశిక్ మాట్లాడుతూ... తాము అందించిన సమాచారం ఆధారంగా చట్టాన్ని అమలు చేయడం, దాడులు చేసి కేసులను నమోదు చేసినందుకు తాము పోలీసు అధికారులను అభినందిస్తున్నామన్నారు. ఈ కారణంతో నిషేధిత ఉత్పత్తుల వితరణ గొలుసుకట్టుకు అడ్డుకట్ట వేసేందుకు సహాయ పడుతుందన్నారు. భారతదేశంలో నకిలీ, నిషిద్ధ ఉత్పత్తులపై వినియోగదారుల అవగాహన కల్పించడం, దానిపై జాగృతి కల్పించేందుకు తాము కట్టుబడి ఉన్నామన్నారు. చట్టవిరుద్ధమైన సిగరెట్ వ్యాపారం అనేది ప్రజారోగ్యానికి, సమాజానికి తీవ్రమైన ముప్పును వృద్ధి చేయడంతో పాటు ప్రభుత్వం పన్ను ఆదాయాన్ని కోల్పోయేలా చేస్తుందన్నారు. చట్టబద్ధమైన వ్యాపారాలకు నష్టం వస్తాయన్నారు. వినియోగదారులు క్రమబద్ధీకరించని ఉత్పత్తులు లభిస్తాయన్నారు. అందువల్ల అక్రమ సిగరెట్ వ్యాపారాన్ని ఎదుర్కొనవలసిన అవసరం ఉందన్నారు. కఠినమైన చర్యలు తీసుకోవడం ద్వారా ముప్పును నిర్మూలించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.



ఏపీలో కుదిరిన విద్యుత్ పిఆర్‌సి

అగ్రిమెంట్‌పై జెఏసి, యాజమాన్యం సంతకాలు

కాంట్రాక్టు ఉద్యోగులకు నిరాశ

అమరావతి : విద్యుత్ ఉద్యోగులు, ప్రభుత్వం మధ్య వేతన సవరణ ఒప్పంద (పిఆర్‌సి) అగ్రిమెంట్ కుదిరింది. ప్రభుత్వం ప్రతిపాదించిన పేస్కేల్‌ను ఆమోదిస్తూ విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు సంతకాలు చేశారు. ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధర్‌బాబు ఆధ్వర్యంలో విద్యుత్ సౌధలో బుధవారం రాత్రి వరకు చర్చలు జరిగాయి. ప్రభుత్వం ప్రతిపాదించిన సింగిల్ మాస్టర్ పేస్కేల్‌కు ఆమోదం తెలుపుతూ జెఎసి నాయకులు సంతకాలు చేశారు. ఫిట్‌మెంట్ 8 శాతానికి ఒప్పుకున్నారు. పెన్షనర్లు, వారి కుటుంబాలకు కూడా ఫిట్‌మెంట్ వర్తిస్తుంది. పిఆర్‌సి బెనిఫిట్స్, సవరించిన వేతనం 2022 ఏప్రిల్ 1 నుంచి అమలు కానున్నాయి. జెఎసి నాయకులు ప్రతిపాదించిన పాత ఇంక్రిమెంట్లకు ప్రభుత్వం ఒప్పుకుంది. పేస్కేల్‌లో అనామలీస్ ఉంటే సరిచేసేందుకు ట్రాన్స్‌కో జెఎమ్‌డి నేతృత్వంలోని మూడు డిస్కమ్‌ల సిఎమ్‌డిలతో హెచ్‌ఆర్ కమిటీ ఏర్పాటు చేస్తామని విజయానంద్ ప్రకటించారు. బుధవారం జరిగిన ఒప్పంద పత్రాలపై జెన్‌కో ఎమ్‌డి చక్రధర్‌బాబు, డైరెక్టర్ సయ్యద్ రఫీ, ట్రాన్స్‌కో జెఎమ్‌డి మల్లారెడ్డి, ఫైనాన్స్ డైరెక్టర్ వీరభద్రారెడ్డి, సిపిడిసిఎల్ సిఎమ్‌డి పద్మ జనార్ధన్‌రెడ్డి, ఇపిడిసిఎల్ సిఎమ్‌డి పృథ్వీతేజ్, ఎస్‌పిడిసిఎల్ సిఎమ్‌డి సంతోష్‌రావు, ఉద్యోగ సంఘాల తరపున జెఎసి ఛైర్మన్ చంద్రశేఖర్, కన్వీనర్ సాయికృష్ణ, వైఎస్‌ఆర్‌టిఎఫ్ నుంచి మహేశ్వరరెడ్డి, ఎస్‌సి, ఎస్‌టి అసోసియేషన్ నాయకులు కిరణ్ ఒప్పందాలపై సంతకాలు చేశారు.

కాంట్రాక్టు ఉద్యోగులకు 2018 పిఆర్‌సి

కొత్త పిఆర్‌సి ఒప్పందంలో కాంట్రాక్టు ఉద్యోగులకు నిరాశ మిగిలింది. విద్యుత్ సంస్థల్లో సుమారు 60వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిలో 30వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులు. ఏదైనా పిఆర్‌సిని అమలు చేసే సమయంలో రెగ్యులర్ ఉద్యోగులతో పాటు వీరికి కూడా కొంత పెంచి రాష్ట్ర ప్రభుత్వాలు ఒకేసారి అమలు చేస్తాయి. అయితే ఈసారి రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులకు ఎలాంటి వేతన పెంపు చేయలేదు. 2018 పిఆర్‌సి అంటే పాత వేతనంపై కేవలం 2 శాతం మాత్రమే పెంచింది. పెంచిన వేతనాన్ని కూడా పిఆర్‌సి అమలు తేదీ 2022 ఏప్రిల్ 1 నుంచి కాకుండా ఆగస్టు నుంచి పెంచుతామని ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఉత్తర్వులు విడుదల చేశారు.

ఒప్పందానికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ మధ్య జరిగిన పిఆర్‌సి ఒప్పందానికి వ్యతిరేకంగా ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ సంతకాల సేకరణ చేపట్టనుంది. కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఈ ఒప్పందం జరిగిందని, ఇది తప్పుడు వేతన ఒప్పందమని స్ట్రగుల్ కమిటీ భావిస్తోంది. దీనిని అడ్డుకునే ప్రయత్నంలో భాగంగా రెగ్యులర్, కాంట్రాక్టు ఉద్యోగుల నుంచి సంతకాల సేకరణ చేపడుతుంది. అనంతరం ఈ సంతకాలను కార్మిక శాఖకు అందించనుంది. ప్రస్తుత పిఆర్‌సిపై అన్ని తరగతుల ఉద్యోగులు ఆగ్రహంగా ఉన్నారు. కొత్త వేతనం అమలు చేస్తే వేతనాలు పెరగాలని, కానీ ప్రభుత్వం రివర్స్ పిఆర్‌సి ఇచ్చిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంతకాల సేకరణతో పాటు చలో విజయవాడ కార్యక్రమాన్ని కూడా స్ట్రగుల్ కమిటీ నిర్వహించేందుకు సన్నద్ధమవుతోంది.

హిందూ యువతితో బయటికి వెళ్లాడని...

ముస్లిం యువకుడిపై మతోన్మాదుల దాడి



ముంబయి : హిందూ యువతితో బయటికి వెళ్లడమే ఆ ముస్లిం యువకుడు చేసిన నేరం. అంతే...మతోన్మాదులు పెట్రేగిపోయారు. ముంబయి లోని బాంద్రా టెర్మినస్ రైల్వే స్టేషన్‌లో అతనిపై దాడి చేసి చితకబాదారు. ఆ సమయంలో జై శ్రీరాం, లవ్ జిహాదీని ఆపండి అంటూ నినాదాలు చేశారు. యువకుడిపై దాడి చేయవద్దని ఆ బాలిక వేడుకుంటున్నా వారు కనికరం చూపలేదు. ఈ సంఘటన గత నెలలోనే జరిగినప్పటికీ మంగళవారం దానికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది. దుండగులు ఆ యువకుడిపై దాడి చేసి కొట్టి ఆ తర్వాత పోలీస్ స్టేషన్‌కు తీసికెళ్లారు.

ఈ ఘటన జూలై 21న జరిగిందని డీసీపీ దీక్షిత్ చెప్పారు. అయితే అది రైల్వే స్టేషన్‌లో జరిగినందున రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చామని తెలిపారు. రైల్వే పోలీసుల పరిధిలోని కేసు కావడంతో తాము కేసు నమోదు చేయలేదని వివరించారు. పోలీసుల కథనం ప్రకారం... యువతీ యువకులు తమ తమ ఇళ్లలో ఎవరికీ చెప్పకుండా బయటికి వచ్చారు. దీంతో యువకుడిపై కిడ్నాప్ కేసు నమోదు చేశారు.

వారు రైలులో ముంబయి నుండి పరారయ్యేందుకు ప్రయత్నించగా ఈ విషయం యువతి బంధువులకు తెలిసింది. దీంతో వారు తమ బలగంతో రైల్వే స్టేషన్‌కు చేరుకొని యువకుడిపై దాడి చేశారు.

నిధుల కొరత రాకూడదు

● ఆర్థిక పరిస్థితిపై సమీక్షలో ఏపీ సీఎం ఆదేశం



అమరావతి : రాష్ట్ర ఖజానాకు నిధుల కొరత ఎటువంటి పరిస్థితుల్లోనూ రాకూడదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. వివిధ ఆదాయ వనరుల శాఖల అధికారులతో బుధవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిధుల కొరత రాకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వస్తున్న ఆదాయం, పలు కార్యక్రమాలకు చేస్తున్న వ్యయంపై అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా వాణిజ్య పన్నుల శాఖ, మద్యం శాఖల ద్వారా వచ్చే ఆదాయంపై లోతుగా చర్చించినట్లు తెలిసింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాలకు నిధుల కొరత రాకుండా చూడటానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా సిఎం సూచించారు. ఇది ఎన్నికల ఏడాదన్న అంశాన్ని కూడా ప్రత్యేకంగా దృష్టిలో ఉంచుకోవాలని చెప్పినట్లు తెలిసింది. అనంతరం ఆర్థిక సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు పూర్తయిన సందర్భంగా ఆదాయ, వ్యయాలపై కూడా అధికారులు కూడా ముఖ్యమంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కేంద్రం ద్వారా వస్తున్న నిధులు, రిజర్వ్‌బ్యాంకు నుంచి ప్రభుత్వ సెక్యూరిటీల వేలం ద్వారా సేకరించిన రుణాలు కలిపి మొత్తం ఆదాయ పరిస్థితులను వివరించారు. అయితే ఆదాయం కన్నా వ్యయం ఎక్కువగా ఉన్నట్లు లెక్కలు తేలాయని సమాచారం. ఈ లోటును ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్ ద్వారా భర్తీ చేస్తామని అధికారులు చెప్పినట్లు తెలిసింది. ఈ సందర్భంలో సైతం ఎన్నికల ఏడాది అంశాన్ని సిఎం ప్రస్తావించినట్లు సమాచారం. ఎట్టి పరిస్థితుల్లోనూ సంక్షేమ పథకాలకు నిధులు సమకూర్చాలని చెప్పారు. . ఇదే సమయంలో మద్యం అమ్మకాలు, తద్వారా సమకూరుతున్న ఆదాయంపైనా ఆ శాఖ అధికారులు వివరించారు. మద్యం అమ్మకాలు తగ్గినట్లు తేలినా, ఆదాయం మాత్రం పెరిగిందని అబ్కారీ అధికారులు వివరించారు.కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై కూడా ముఖ్యమంత్రి వాకబు చేసినట్లు తెలిసింది. ఏయే పథకాలకు ఎంత రావాల్సి ఉంది, అందులో ఇప్పటివరకు వచ్చిన నిధులు ఎంత అన్నది ఆర్థిక శాఖ అధికారులు వివరించారు. ఇంకా రావాల్సిన నిధులపై ఫోకస్ పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ భేటీలో ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రావత్‌తోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ విజన్ వినాశకరం

సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు



అమరావతి : తెలుగుదేశం పార్టీ విశాఖలో ప్రకటించిన విజన్ 2047 వినాశకరమైందని, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడేది కాదని సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు విమర్శించారు. బుధవారం విజయవాడలో ఆ పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి బిజెపి చేసిన ద్రోహాన్ని ఎండగట్టారు. విజన్ 2020 తర్వాత వ్యవస్థ సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం పెరిగాయని అయినా పాలకులు పాఠం నేర్చుకోవడం లేదని తెలిపారు. విజన్ 2047ని కొత్త సీసాలో పాత సారాగా ఆయన అభివర్ణించారు. ప్రత్యేక హోదా ఇవ్వకుండా, విభజన హామీలు అమలు జరపకుండా, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరిస్తూ రాష్ట్రానికి వెన్నుపోటు పొడుస్తుంటే వైసిపి, టిడిపిలు బిజెపిని ఎలా బలపరుస్తున్నాయని ప్రశ్నించారు. ఒకవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానంటూ వాగ్దానాలు చేసే చంద్రబాబు నాయుడు ప్రైవేటీకరణ విధానాలను అమలు చేయాలని, విద్యాసంస్థలను కుదించాలని, విద్యుత్ సంస్కరణలను కొనసాగించాలని తన విజన్ 2047లో చెప్పడం ప్రజా ప్రయోజనాలకు, రాష్ట్రాభివృద్ధికి తీవ్ర విఘాతం కలిగిస్తుందని పేర్కొన్నారు. పి4 విధానంలో ప్రజల పాత్ర ఒక భ్రమ అని, సహజ వనరులను దోచుకోవడానికే పి4 విధానం తోడ్పడుతుందని విమర్శించారు. వైసిపి విధానాలు రాష్ట్రాభివృద్ధిని దెబ్బతీశాయని, దానికి ప్రత్యామ్నాయంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని చెబుతున్న చంద్రబాబు నాయుడు గత విధానాలనే అనుసరించడం, అభివృద్ధికి ఎలా దోహదపడుతుందో చెప్పాలన్నారు. బిజెపి కేంద్రంలో అనుసరించే విధానాలనే రాష్ట్రంలో వైసిపి అనుసరిస్తున్నదని, ఈ రెండు విధానాలకు తెలుగుదేశం పార్టీ ప్రకటించిన విజన్‌కు ఏ మాత్రమూ భిన్నం కాదని అన్నారు. గతం నుండి పాఠాలు నేర్చుకోకుండా, పాచిపోయిన పాత విధానాలనే అమలు చేసి రాష్ట్రాన్ని సుడిగుండంలోకి నెట్టొద్దని, టిడిపి తన విధానాలపై పునరాలోచన చేసి రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి, యువతరం భవిష్యత్‌కి తోడ్పడే ప్రత్యామ్నాయ విధానాలు తీసుకోవాలని, ప్రపంచంలో మారుతున్న కొత్త పరిస్థితులను అధ్యయనం చేయాలని శ్రీనివాసరావు సూచించారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపిని మట్టి కరిపించాలని, బిజెపిని ప్రత్యక్షంగా, పరోక్షంగా బలపరిచే మిత్రులకు కూడా మద్దతు ఇవ్వొద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో సిపిఎం ప్రజా పునాదిని విస్తరించుకోవడానికి, పార్టీ బలపడటానికి సూచనలు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, వై వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉపకారవేతనాలు పెంచండి

● మంత్రి హరీశ్‌రావు హెూమియో వైద్యవిద్యార్థుల పోస్ట్ కార్డులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తమకు ఉపకారవేతనాలు పెంచాలని కోరుతూ హైదరాబాద్ రామాంతపూర్‌లోని హెూమియో కళాశాల పీజీ విద్యార్థులు, హౌస్ సర్జన్లు డిమాండ్ చేశారు. గత 22 రోజుల నుంచి విధులను బహిష్కరించి ఆస్పత్రి ప్రాంగణంలో నిరసన తెలుపుతున్న వారు బుధవారం మంత్రి హరీశ్ రావుకు పోస్టు కార్డులపై తమ డిమాండ్‌లను రాసి పోస్ట్ చేశారు.

ప్రతి రెండేండ్లకు ఒకసారి ఉపకారవేతనాలను పెంచాల్సి ఉన్నప్పటికీ తెలంగాణ వచ్చినప్పటి నుంచి పెంచలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణ చరిత్ర మహోన్నతం

ఉన్నత విద్యామండలి ఛైర్మెన్ లింబాద్రి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ చరిత్ర మహోన్నతమైనదని ఉన్నత విద్యామండలి ఛైర్మెన్ ఆర్ లింబాద్రి అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో చరిత్రకారులు అడపా సత్యనారాయణ, ద్యావనపల్లి సత్యనారాయణ రచించిన 'తెలంగాణ చరిత్ర' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లింబాద్రి మాట్లాడుతూ తెలంగాణ సమాజం ఆది నుంచి మత సామరస్యం, మానవీయ విలువలకు కేంద్రంగా నిలిచిందని చెప్పారు. భారతదేశ చరిత్ర పటంలో తెలంగాణ చరిత్ర అజరామరమైందని అన్నారు. రాష్ట్ర అవతరణ తర్వాత చరిత్రను వెలికితీసే కృషి ముమ్మరంగా కొనసాగుతున్నదని వివరించారు. తెలంగాణ చరిత్ర, కళలు, సాహిత్యం, ఈ నేలపై ఎగిసిన విప్లవాలు, ఉద్యమాల సమగ్ర చరిత్ర అవగాహన చేసుకుంటేనే భవిష్యత్ పునర్నిర్మాణం శక్తివంతంగా ఉంటుందన్నారు. ప్రధానంగా పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారికి ఈ గ్రంథం ఉపయోగపడుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని తర్వాత తరాలకు అందజేయాలంటే చరిత్ర, సంస్కృతిని నిక్షిప్తం చేసి అందచేయాల్సిన అవసరముందన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) ఉపకులపతి డి రవీందర్ యాదవ్ మాట్లాడుతూ మొదట దీన్ని ఆంగ్లంలో, ఇప్పుడు తెలుగులో అందించటం వల్ల చరిత్ర విద్యార్థులకు ఎంతగానో ఉపకరిస్తుందని చెప్పారు. తెలంగాణ సాహిత్య అకాడమి ఛైర్మెన్ జూలూరు గౌరీ శంకర్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం అనంతరం ఎంతో సాహిత్యం వెలువడుతున్నప్పటికీ చరిత్ర, సంస్కృతి, ఉద్యమాల విషయంలో ఇది ఒక అద్భుతమైన గ్రంథమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మెన్లు వి వెంకటరమణ, ఎస్‌కే మహమూద్, ప్రొఫెసర్ రమణ నాయక్, తెలంగాణ ఇంజనీర్ల జేఏసీ ఛైర్మెన్ తన్నీరు వెంకటేశం, పుస్తక రచయితలు అడపా సత్యనారాయణ, ద్యావనపల్లి సత్యనారాయణ, పబ్లిషర్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఏడు విప్లవాత్మక లైట్వెయిట్ 4డబ్ల్యూడీ ట్రాక్టర్ల విడుదల



నవతెలంగాణ : మహీంద్రా గ్రూప్లో భాగమైన మహీంద్రా ట్రాక్టర్స్, భవిష్యత్ - సిద్ధమైన ట్రాక్టర్ల శ్రేణి-మహీంద్రా ఓజేఏ ను విడుదల చేసింది. ఏడు విప్లవాత్మక లైట్వెయిట్ 4డబ్ల్యూడీ ట్రాక్టర్లను విడుదల చేయడంతో వ్యవసాయాన్ని సంపూర్ణంగా మార్చేందుకు మహీంద్రా ఓజేఏ సిద్ధ మైంది. ఈసందర్భంగా కొత్త ఓజేఏ ట్రాక్టర్ శ్రేణిని విడుదల చేయడంపై మహీంద్రా అండ్ మహీంద్రా ఫార్మ్ ఎక్విప్మెంట్ సెక్టార్ ప్రెసిడెంట్ హేమంత్ సిక్కా మాట్లాడుతూ... కొత్త ఓజేఏ శ్రేణి తేలికపాటి ట్రాక్టర్లు శక్తి పవర్ హౌస్, ఇది ప్రగతిశీల రైతుల ను లక్ష్యంగా చేసుకుందన్నారు. ఓజేఏ ట్రాక్టర్లు మహీంద్రాకు గ్లోబల్ ట్రాక్టర్ పరిశ్రమలో 25 శాతం అవసరాలు తీర్చడంలోస హాయ పడ్డాయన్నారు. అదే సమయంలో యూరప్, ఎసెన్ వంటి కొత్త మార్కెట్లను తెరుస్తున్నాయన్నారు. మహీంద్ర అం డ్ మహీంద్రా లిమిటెడ్ ఫార్మ్ డివిజన్ సీఈఓ విక్రమ్ వాఘ్ మా ట్లాడుతూ... 4డబ్ల్యూడీ సామర్థ్యాలను ప్రామాణికంగా విడుద ల చేసిన ఈ ట్రాక్టర్లు వేగంగా అభివృద్ధి చెందుతున్న విభాగాల్లో మరింతగా చొచ్చుకుపోవడానికి తమకు వీలు కల్పిస్తుంద న్నారు. మూడు అధునాతన టెక్నాలజీ ప్యాక్ లను ఇవి కలిగి ఉన్నాయన్నారు. అవి పీఆర్డీ జేఏ, మై ఓజేఏ, రోబో ఓజేఏ, ఓజేఏ ప్రత్యేకంగా జహీరాబాద్లో తయారు చేయబడుతుంద న్నారు. అక్టోబర్ నుండి భారతదేశంలోని వినియోగదారులకు ఈ శ్రేణి అందుబాటులో ఉంటుందన్నారు.